

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

శనివారం | 20 | సెప్టెంబర్ | 2025 | పేజీలు : 20




## రాజకీయ వ్యవస్థను భ్రష్టు పట్టించిన
# కేసీఆర్

బీఆర్ఎస్ పార్టీ చేస్తే సంసారం
వేరే వాళ్లు చేస్తే వ్యభిచారమా

అధికారంలో ఉన్న పదేళ్ల లో 36 మంది ఎమ్మెల్యేలను
బీఆర్ఎస్ పార్టీలో చేర్చుకున్నారు

అందులో ఏ ఒక్కరూ ఎందుకు రాజీనామా చేయలేదు

రాజకీయ జన్మనిచ్చిన నియోజకవర్గ ప్రజలకు ఎంత చేసినా తక్కువే

ఈ నెల ఆఖరుకు స్పీకర్ కు నా వివరణ పంపిస్తా
స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, సెప్టెంబర్ 19, మేజర్ న్యూస్, తెలంగాణ రాష్ట్రంలో రాజకీయ వ్యవస్థను కేసీఆర్ భ్రష్టు పట్టించారని మాజీ ఉప ముఖ్యమంత్రి , స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ అధికా రంలో ఉన్న పదేళ్లలో 36 మంది ఎమ్మెల్యేలను బీఆర్ ఎస్ పార్టీలో చేర్చుకొని ఇద్దరికి మంత్రి పదవులు ఇచ్చారని తెలిపారు మిగతా 2లో..

# సురేఖమ్మ... నువ్వు సల్లంగుండాలె!



డెత్ గ్రాట్యూటీ సత్వరంగా ఇచ్చినందుకు మంత్రికి బాధిత కుటుంబీకుల కృతజ్ఞతలు

20 బాధిత కుటుంబాలకు రూ. కోటి ఐదు లక్షలు అందజేసిన మంత్రి సురేఖ

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్ సెప్టెంబర్ 19, మేజర్ న్యూస్: స్టేట్ ఎండోమెంటు శాఖ పరిధిలోని పలువురికి డెత్ గ్రాట్యూటీ సత్వరంగా ఇప్పించినందుకు రాష్ట్ర మంత్రి కొండా సురేఖ కు బాధిత కుటుం బీకులు ఆత్మీయ కృతజ్ఞతలు తెలిపారు. సురేఖమ్మ... నువ్వు సల్లంగుండాలె అంటూ భావోద్వేగ వచనాలతో ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు మిగతా 5లో..



6 లో

## బతుకమ్మ ప్రారంభోత్సవ వేడుకల
## ఏర్పాట్లు త్వరగా పూర్తి చేయాలి
హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

## ఉద్యోగ ప్రస్థానంలో ఉత్తమ సేవలందిస్తే చిరస్థాయిగా నిలిచిపోతారు



7 లో

పదవి విరమణ అనంతరం
ప్రశాంత జీవితం గడపాలి

ఎంఈఓ ఊరుగొండ
ఉప్పలయ్య సేవలు మరువలేనివి

సర్వేపల్లి రాధాకృష్ణ విగ్రహం ఏర్పాటు
చేయడం హర్షనియం

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర
సత్యనారాయణ రావు

ఎంఈఓ ఉప్పలయ్య పదవి విరమణ
కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ విగ్రహావిష్కరణ



## బీసీలకు బడ్జెట్ లో లక్ష కోట్లు కేటాయించాలి

వచ్చే స్థానిక ఎన్నికల్లో పార్టీ తరపున పోటీ చేస్తాం

టీఆర్పీ రాష్ట్ర అధ్యక్షుడు తీన్మార్ మల్లన్న

టీఆర్పీ వరంగల్ డిక్లరేషన్ విడుదల

2 లో

## భవిష్యత్ అవసరాల కోసం ఎస్‌పివిని కొనసాగించండి

స్మార్ట్ సిటీ మిషన్ డైరెక్టర్
నగరం నుండి వర్చువల్ గా
పాల్గొన్న కమిషనర్
చాహత్ బాజ్ పాయ్

8 లో





## మంత్రి జూపల్లిని కలిసిన చల్లా దంపతులు

స్టేషన్ ఘనపూర్, సెప్టెంబర్19,మేజర్ న్యూస్(సూర్య):తెలంగాణ రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావును హైదరాబాదులో రవీంద్రభారతిలో మాజీ సర్పంచ్ చల్లా ఉమాసుధీర్ రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డి శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తాటికొండ గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న నిర్మించిన గడి గోడలు, బురుజులు శిథిల వ్యవస్థకు గురైనవని అలాగే ఖిలాగుట్టకు మెట్లు వేయించి వల్లభ రాయి చెరువు నుండి మల్లన్న గండి వరకు దాన్ని ఒక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కమిషన్ ఎం.భవాని రెడ్డి, చల్లా ఇంద్రజిత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## డిపో మేనేజర్ గా బాధ్యతల స్వీకరణ



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,సెప్టెంబర్ 19,మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ డిపో మేనేజర్ గా వి.కళ్యాణి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ముషీరాబాద్ డిపో నుంచి మహబూబాబాద్ డిపోకు పదోన్నతి పై వచ్చారు.ఇక్కడ పనిచేసిన డిపో మేనేజర్ ఎం శివప్రసాద్ ఖమ్మం కు బదిలీ అయ్యారు. ఆయన వద్ద నుండి నూతన డిఎంగా వి. కళ్యాణి ఛారజ్స్ తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆఫీస్ సూపర్డెంట్ శ్రీమన్నారాయణ, ఎం.ఎఫ్ .పాపిరెడ్డి, సీనియర్ అసిస్టెంట్ రుక్మిణి, ఏడీసీలు, ఆఫీస్ సిబ్బంది మరియు ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

## హోంగార్డ్ ఆఫీసర్‌ల సమస్యల పరిష్కారానికి ముందుంటాం

### -జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్

### హోంగార్డ్ సిబ్బందికి రైన్ కోట్స్, ఉలెన్ జాకెట్స్ పంపిణి



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 19,మేజర్ న్యూస్ (సూర్య): హోంగార్డ్ ఆఫీసర్ ల సమస్యల పరిష్కారానికిముందుంటామని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ అన్నారు. మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో హోంగార్డ్ ఆఫీసర్స్ సిబ్బందికి డీజీపీ కార్యాలయం నుండి వచ్చిన రైన్ కోట్స్, ఉలెన్ జాకెట్స్ ఎస్పీ అందించారు. హోంగార్డు సిబ్బందికి విధి నిర్వహణలో కానీ వ్యక్తిగతంగా కానీ ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే తెలపాలని సూచించారు.యూనిఫాం సర్వీస్ డెలివరీలో అందరూ సమానమని అందరము ఒకే కుటుంబ సభ్యులకు సంబంధించిన వారిమని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్.ఐ భాస్కర్, హోమ్ గార్డ్ ఆఫీసర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# రాజకీయ వ్యవస్థను భ్రష్టు పట్టించిన కేసీఆర్



### సభ్యత, సంస్కారం మరిచి వ్యక్తిగత విమర్శలు రాజకీయాలకు మంచిది కాదు

### ప్రజల చేత , పార్టీల చేత తిరస్కరించబడిన వ్యక్తి ఆరోపణలు చేయడం సిగ్గు చేటు

మొదటి పేజీ తరువాయి..

అందులో ఏ ఒక్కరూ ఎందుకు రాజీనామా చేయలేదన్నారు. వాళ్లు చేస్తే సంసారం వేరే వాళ్లు చేస్తే వ్యభిచారమా అని దుయ్యబట్టారు. అప్పుడు లేని విలువలు ఇప్పుడే వచ్చాయా అని ప్రశ్నించారు. కొంత మంది స్థాయిని మరచి సభ్యత, సంస్కారం లేకుండా మాట్లాడుతున్నారని తెలిపారు. రాజకీయ విమర్శలు కాకుండా వ్యక్తిగత విమర్శలు చేయడం రాజకీయాలకు మంచిది కాదని హితవు పలికారు. వాళ్ల లాగా నాకు మాట్లాడం వచ్చుని కానీ తాను చదువుకున్న చదువు సమాజంలో ఉన్న మర్యాద వల్ల మా ట్లాడేందుకు సభ్యత అడ్డు వస్తుందని అన్నారు. వాళ్ల వ్యాఖ్యలను వాళ్ల విజ్ఞతకే వదిలేస్తున్నట్లు పేర్కొన్నారు. 15 ఏళ్ల ఎమ్మెల్యేగా ఉండి నియోజకవర్గ అభివృద్ధిని పట్టించుకోకుండా , అవినీతి , అక్రమాలకు పాల్పడుతు, చిలిపి పనులు చేసి దళిత బంధు అమ్ముకుని బిఫాం అమ్ముకున్న వ్యక్తులు నేడు సుద్ద పూసలాగా మాట్లాడుతున్నారని ఆరోపించారు. రాజకీయ విధా నాలపై , అభివృద్ధి పనులపై మాట్లాడితే సమాదానం చెప్పవచ్చు కానీ దిగజారుడు మాటలకు ఎలాంటి సమాదానం చెప్పాలని అన్నారు. ఇలాంటి వ్యక్తుల వల్ల రాజకీయాలు భ్రష్టు పడుతున్నాయని తెలిపారు. ప్రజల చేత , పార్టీల చేత తిరస్కరించబడిన వ్యక్తి , మేడారంలో మహిళాలు పార్టీలోకి రావద్దని పూజలుచేసిన వ్యక్తి మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఎన్నో హామీలు ఇచ్చానని , నియోజకవర్గ అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం తో కలిసి పని చేస్తున్నట్లు తెలిపారు. స్పీకర్ మా అందరికి నోటీసులు ఇచ్చారని ఈ నెల అఖరు వరకు స్పీకర్ కు నా వివరణ పంపిస్తానని చెప్పారు. స్పీకర్ నిర్ణయం బట్టి భవిష్యత్తు కార్యాచరణ ఉండటందని , పార్టీ మారిన వారిలో నేను మొదటి వాడిని కాదని చివరి వాడిని కాదని అన్నారు. నేను ఎవరి దగ్గర మోకారిల్లే వ్యక్తిని కాదని కడియం శ్రీహరి ఎప్పుడు ఐకాన్ గానే ఉంటాడని స్పష్టంచేశారు. రాజకీయ జన్మనిచ్చిన నియోజకవర్గ ప్రజలకు ఎంత చేసినా తక్కువేనన్నారు. రాష్ట్రం కడియం శ్రీహరికి ఈ హోదా పేరు ఉందంటే దానికి కారణం స్టేషన్ ఘన్ పూర్ నియోజకవర్గ ప్రజలు పెట్టిన రాజకీయ బిక్ష మాత్రమే అన్నారు. స్టేషన్ ఘన్ పూర్ నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యే చొరవ చూపెడుతున్న సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. 21 నెలలలోనే 1025 కోట్ల పై చిలుకు నిధులతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. సాగు, నీరు, విద్యా, వైద్యంతో పాటు విద్యుత్ రంగాలకు పెద్ద పీట వేస్తున్నట్లు పేర్కొన్నారు. సమావేశంలో నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు బడ్జెట్ లో లక్ష కోట్లు కేటాయించాలి



హనుమకొండ, సెప్టెంబర్ 19 ,మేజర్ న్యూస్: కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్లు అవుతున్నా కామారెడ్డి డిక్లరేషన్ పట్టించుకోలేదని, బీసీలకు కాంగ్రెస్ సహా బీఆర్ఎస్,బీజేపిలు మోసం చేశాయని తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షుడు తీన్మార్ మల్లన్న ఆరోపించారు. హనుమకొండలోని హరిత కాకతీయ హోటల్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వరంగల్ డిక్లరేషన్ ను ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాము పది అంశాలను ఎజెండాగా పెట్టుకుని ముందుకు పోతున్నామన్నారు. ప్రొపెసర్ జయశంకర్ సార్ ను జాతిపితగా గుర్తించాలని నిర్ణయించామన్నారు. బీసీలకు ప్రతి సంవత్సరం లక్ష కోట్లు బడ్జెట్ ను ప్రభుత్వం కేటాయించాలని, లేదంటే అధికారంలోకి వచ్చిన తరువాత తామే కేటాయిస్తామన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీకి భారతరత్న ఇవ్వాలని రెండో అంశంగా పెట్టుకున్నామన్నారు. జనాభా దామాషా ప్రకారం విద్యా, వైద్యం తదితర రంగాల్లో రిజర్వేషన్‌పెట్టాలని కామన్ మినిమంలో పెట్టామన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ ప్రతి సంవత్సరం 20 వేల కోట్లు ఖర్చుచేస్తామని చెప్పి కనీసం రెండువేల కోట్లు కూడా ఖర్చు పెట్టలేదన్నారు.గడిచిన రెండేళ్ల కాలంలో కాంగ్రెస్, గత పదేళ్ల కాలంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్, కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ బీసీలను మోసం చేశాయన్నారు. బీసీలలో భూమిలేని కుటుంబాలు 18 లక్షలు ఉన్నాయన్నారు. తాము అధికారంలోకి వస్తే భూమి లేని బీసీలకు రెండు ఎకరాల భూమి ఇస్తామన్నారు.తెలంగాణలో మేము ఎవ్వరికి శత్రువులం కాదన్నారు. మా పార్టీలో అందరికి స్థానం ఇస్తామన్నారు. అగ్రవర్ణ పేదలను ఆదుకుంటామని, వారందరికీ ఇల్లు నిర్మించి ఇస్తామన్నారు. సచార్ కమిటీ ఆధారంగా ముస్లింల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. విద్య, ఉద్యోగ రంగాల్లో జనాభా దామాషా ఆధారంగా రిజర్వేషన్లు కల్పిస్తామన్నారు. ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు అమలు చేస్తామన్నారు. ప్రతి ఒక్కరికీ ఉచిత విద్య, వైద్య సేవలు కార్పొరేట్ స్థాయిలో అందిస్తామని, మహిళకు సముచిత స్థానం కల్పిస్తామన్నారు.

వరంగల్ ను రెండో రాజధానిగా తాము అధికారంలోకి వస్తే చేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ 26 అంశాలు ప్రకటించి ఒక్కటి కూడా అమలు చేయలేదన్నారు. రాష్ట్రంలో బీసీలను, బీసీ ఉద్యోగు లను అణచివేయాలని చూస్తే ఊరుకోమన్నారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో పార్టీ తరపున పోటీ చేస్తామన్నారు. విలేఖరుల సమావేశంలో టీఆర్పీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ లు ఎం. రజినీ కుమార్ యాదవ్, హరిశంకర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి వట్టెం జానయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# మహిళ ఆరోగ్యంగా ఉంటే కుటుంబమంతా ఆరోగ్యమే

### తాడ్వాయి వైద్యాధికారి రణధీర్, చిరంజీవి



తాడ్వాయి సెప్టెంబర్ 19మేజర్ న్యూస్ సూర్య : మహిళల ఆరోగ్యమే ప్రధాన లక్ష్యంగా కుటుంబంలో మహిళ ఆరోగ్యంగా ఉంటే కుటుంబమంతా ఆరోగ్యంగా ఉంటుందని వైద్యాధికారి రణధీర్ కుమార్,చిరంజీవి అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'స్వస్థనారి స్వశక్తి పరివార్ అభియాన్' కార్యక్రమములో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పిల్లల వైద్య నిపుణులైన డాక్టర్ నవీన్ తాడ్వాయి,మేడారం, గంగారం సబ్ సెంటర్ల పరిధిలోని ఆరోగ్య సమస్యలు ఉన్న 1నుండి 12 సంవత్సరాల లోపు పిల్లలను తరలించిన వారిని పరీక్షించి అవసరమైన పరీక్షలు నిర్వహించారు.పిల్లలు పెద్దలు అందరికీ 313వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు.స్కానింగ్,ఎక్స్ రే కోసం ములుగు జిల్లా ప్రధాన ఆసుపత్రికి రిఫర్ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పైడాకుల అశోక్ జన్మదిన వేడుకలు



వెంకటాపురంనూగూరు సెప్టెంబర్ 19 సూర్య మేజర్ న్యూస్ : ములుగు జిల్లావెంకటాపురం మండల కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ జన్మదిన వేడుకలు మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో వెంకటాపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్ పిఎసి చైర్మన్ చి డెం మోహన్ రావు కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షులు శివ కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు సాయి కిసాన్ సెల్ అధ్యక్షులు జల్లిగంపల కళాధర్ ఎస్సీ సెల్ అధ్యక్షులు శ్రీను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాలసాని వేణు రంగయ్య నాయుడు ప్రసాదు మురళి కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు సీతాదేవి అలాగే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు యువ నాయకులు యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.



## మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

### పుట్ట మధుకర్



మల్హార్, సెప్టెంబర్ 19 మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని ఎడ్లపల్లి గ్రామంలో ఇటీవల మృతి చెందిన పంతకాని వెంకటి దిన కర్మ కార్యక్రమానికి మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ హజరై మృతుని చిత్రపటానికి పూలమాలలతో నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించారు. అలాగే ఇటీవల రుద్రవేణి రాజయ్య మరణించగ వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కుంభం రాఘవరెడ్డి, మాజీ జడ్పీటీసీ గోనె శ్రీనివాస్ రావు,ఎడ్లపల్లి గ్రామకమిటీ అధ్యక్షుడు వెంకట్ రాజు, మండల సోషల్ మీడియా ఇంచార్జి అక్కినవేని సుమన్, మాజీ ఉప సర్పంచ్ లు రాజేశ్వర్ రావు,ఇండ్ల మహేందర్,మాజీ వార్డు సభ్యులు అక్కినవేని శ్రీనివాస్, గుర్రం మల్లేష్,నాయకులు తోకల సమ్మయ్య, మంథని బుచ్చయ్య,చేనవేని తిరుపతి, పంథాకని సురేష్, తోట రాజయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు కళాశాలలో పేరెంట్స్ కమిటీ సమావేశం



చిట్యాల, సెప్టెంబర్ 19 మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూ నియర్ కళాశాలలో శనివా రం పేరెంట్స్, లెక్చరర్లతో సమావేశం నిర్వహించను నట్లు కళాశాల ప్రిన్సిపల్ శ్రీదేవి తెలిపారు. శుక్రవా రం కళాశాలలో ప్రిన్సిపల్ శ్రీదేవి మాట్లాడుతూ ఇంటర్మీడియట్ బోర్డ్ కమిష నర్ కృష్ణ ఆదిత్య ఆదేశాల మేరకు కళాశాలలో విద్యా ప్రమాణాలు మెరుగుపరచడానికి విద్యార్థుల పేరెంట్స్ లతో సమావేశ ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు ఆమె తెలిపారు. శనివారం మధ్యాహ్నం కళాశాలలో జరిగే పేరెంట్స్ కమిటీ సమావేశానికి విద్యార్థుల తల్లి దండ్రులు హాజరు కావాలని ఆమె కోరారు.

## విద్యార్థినికి ఎన్నారై చేయూత




జఫర్ గడ్, సెప్టెంబర్ 19 మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని తిమ్మంపేట గ్రామంలో తాళ్లపల్లి స్పందన అనే డిగ్రీ విద్యార్థినికి చదువుకు ఎన్నారై వినయ్ కుమార్ రెడ్డి తన చేయూతను అందించి దాతృత్వాన్ని చాటుకున్నాడు. తాళ్లపల్లి స్పందన ఇంటర్ చదువు తున్నపుడు తన తండ్రి తాళ్లపల్లి రాజు ఆకస్మిక మరణం వల్ల ఆమె చదువు , భవిష్యత్తు ప్రశ్నా ర్థకమైన వేళ మేమున్నామంటూ అమెరికా లోని ( మిన్నెసోటా ప్రాంత తెలంగాణ అసోసియేషన్ ) అధ్యక్షులు చాడ వినయ్ కుమార్ రెడ్డి నేతృత్వంలో విద్యార్థినికి డిగ్రీ చదువుకు, ఖర్చులకు తొంభై వేయిల రూపాయల అర్థిక సహాయాన్ని అందించి తమ పెద్ద మనసును చాటుకున్నారు. తన డిగ్రీ చదువుకు తోడ్పాటు అందించిన ఎన్నారై చాడా వినయ్ కుమార్ రెడ్డి, బృందానికి స్పందన హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు.



## ఎల్.బి కళాశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

### ఆకట్టుకున్న కళాశాల విద్యార్థినుల నృత్యాలు



వరంగల్ సెప్టెంబర్ 19 మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ సంస్కృతికి ప్రతిబింబం బతుకమ్మ పండుగని,పూలనే దేవతలుగా పూజించే గొప్ప సంస్కృతి తెలంగాణ సొంతమని ఆరట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ జ్యోతి అన్నారు. శుక్రవారం తెలంగాణ సంస్కృతిక సంప్రదాయానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ సంబరాలను జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో లాల్ బహాదుర్ కళాశాలలో ఘనంగా జరుపుకున్నారు. అధ్యాపకులు, విద్యార్థులు రంగు,రంగుల పూలతో బతుకమ్మలను తయారు చేసి ఆటాపాటల్లో పాల్గొన్నారు.బతుకమ్మ వేడుకల్లో ఆరట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ జ్యోతి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులతో కలిసి బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆరట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ జ్యోతి మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయానికి ప్రతీక బతుకమ్మ పండుగ అని,బతుకమ్మ పండుగ భూమి,నీరు,పువ్వులు మానవుల మధ్య సంబంధాన్ని సూచిస్తుందన్నారు. అనంతరం బతుకమ్మలను స్థానిక శివారులోని కుంటలో నిమజ్జనం చేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.అరుణ డిహెచ్ రావు, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా. కె.రాజేందర్ రెడ్డి,అధ్యాపకులు కె.యాకయ్య, రాఘవేందర్ రెడ్డి,హింగే రాజేశ్వరరావు,తెలుగు విభాగ అధిపతి ఉమ్మగోని శ్రీనివాస్,నగేష్,విద్యార్థినీ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం



స్టేషన్ ఘనపూర్, సెప్టెంబర్ 19,మేజర్ న్యూస్(సూర్య): జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ పరిధిలోని శివినిపల్లిలోని 2 వ అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడీ టీచర్ టి. ఉపేంద్ర ఆధ్వర్యంలో పోషన మాస ఉత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి సూపర్వైజర్ సుజాత ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు పౌష్టికాహారం తీసుకోవడం వల్ల సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. ఈ నెల 17 నుంచి అక్టోబర్ 16 వరకు పోషణ మహోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.తల్లి పాలు బిడ్డకు శ్రేష్టమైనవని అన్నారు.ఈ కార్యక్రమంలో గర్భిణీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.



# భూభారతి దరఖాస్తులను వారం రోజుల్లోగా పరిష్కరించాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

### భూభారతి దరఖాస్తులు, ప్రభుత్వ భూములపై ఆర్డీవోలు, తహసీల్దార్లతో సమీక్షా సమావేశం



హనుమకొండ సూర్య ప్రతినిధి, సెప్టెంబర్ 19 మేజర్ న్యూస్ : భూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ సదస్సులను నిర్వహించగా నిబంధనలను అనుసరించి ఆమోదయోగ్యమైన అన్ని దరఖాస్తులను వారం రోజుల్లోగా పరిష్కారానికి చర్యలు చేపట్టాలని రెవెన్యూ అధికారులను హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో రెవెన్యూ సదస్సులలో వచ్చిన భూభారతి దరఖాస్తులు, ఇప్పటివరకు పరిష్కరించిన వాటి సంఖ్య, ఇంకా పరిష్కారమయ్యే దరఖాస్తులు, 22( ఏ) కిందకు వచ్చే భూములు, సాదా బైనామా, ఫారెస్ట్ భూములు, శిఖం, అసైన్డ్ భూములు, తదితర రెవెన్యూ అంశాలపై హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్, ఆర్డీవోలు, తహసీల్దార్లతో కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. సమీక్షా సమావేశంలో మండలాల వారీగా భూభారతి దరఖాస్తులు, పరిష్కరించిన దరఖాస్తులు, ప్రభుత్వ భూములకు సంబంధించిన వివరాలను, సాదా బైనామా దరఖాస్తుల గురించి తహసీల్దార్లు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహబరీష్ మాట్లాడుతూ భూభారతి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలన్నారు. జిల్లాలోని మండలాల పరిధిలో ఉన్న ప్రభుత్వ, చెరువు శిఖం, అసైన్డ్ తదితర ప్రభుత్వ భూముల వివరాలను అందజేయాలని పేర్కొన్నారు. సమావేశంలో హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ నారాయణ, తహసీల్దారులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## టియూఎఫ్ మహబూబాబాద్ నియోజకవర్గ ఇన్చార్జిగా కృష్ణ నియామకం



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 19, మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మహబూబాబాద్ నియోజక వర్గ ఇన్చార్జిగా ఉద్యమకారుడు దేశ గాని కృష్ణ నియామకమయ్యారు. తనను నియమించిన టీయూఫ్ రాష్ట్ర కార్య వర్గానికి తెలిపారు. రేవంత్ రెడ్డి ఎన్నికల సమయములో తమ మానిఫెస్టోలో ఉద్యమకారుల కు ప్రక టించిన విధముగా వాటిని తూచా తప్పకుండా ఆమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ నెల 21 వ తేదిన మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో అమరవీరుల స్థూపం వద్దకు బస్సు యాత ఉ, 9:00 గం. లకు చేరుకోనున్నది. ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు నెరవేర్చేంతవరకు రాష్ట్రంలోని 584 మండలాలను కలుపుకొని బస్సు యాత్ర ద్వారా అందరిని భాగస్వామ్యం చేయడమే ముఖ్య ఉద్దేశమన్నారు. కావున ప్రతి ఒక్క ఉద్యమకారుడు హాజరై మద్దతు తెలపాలన్నారు.

# ప్రణాళిక ప్రకారం స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ చేపట్టాలి

### రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

### స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ పై జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించిన సీఈఓ




ములుగు, సూర్యప్రతినిధి సెప్టెంబర్ 19 (మేజర్ న్యూస్): ప్రణాళిక ప్రకారం స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ చేపట్టాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ పై జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర ఎన్నికల సంఘం సీఈఓ సుదర్శన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఈ వీసి లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఎస్.ఐ.ఆర్ నిర్వహణ కంటే ముందు ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో 2002 ఎస్.ఐ.ఆర్ డేటా ను



2025 ఎస్.ఎస్.ఆర్ డేటా తో కంపేర్ చేసుకోవాలని ఈ రెండు జాబితాలో కామన్ గా ఉన్న పేర్లు మినహాయించి 2002 తర్వాత ఓటరుగా నమోదైన వారి వివరాలను క్షేత్రస్థాయిలో మరోసారి ధృవీకరించాల్సి ఉంటుందని అన్నారు. ఎస్.ఐ.ఆర్ నిర్వహణ పై మాస్టర్ ట్రైయినర్ల ద్వారా బూత్ స్థాయి సిబ్బందికి సంపూర్ణ అవగాహన కల్పించాలని అన్నారు. బీహార్, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల్లో ఇటీవల ఎస్.ఐ.ఆర్ చేయడం జరిగిందని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో రిటర్నింగ్ అధికారి, ఏఈఆర్ఓ, డిప్యూటీ తహసిల్దారులు, బి.ఎల్.ఓ సూపర్వైజర్లతో రెగ్యులర్గా సమావేశాలు నిర్వహించాలని, ప్రతిరోజు లక్ష్యాలను నిర్దేశించుకోని ఎస్.ఐ.ఆర్ చేపట్టేలా కార్యాచరణ తయారు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజనల్ అధికారి వెంకటేష్, ములుగు తహసిల్దార్ విజయభాస్కర్, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సూపర్ఇండెంట్ సలీం, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు

### పంచాయతీ కార్యదర్శులకు రశీదు పుస్తకాలు అందించాలి

### భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

భూపాలపల్లి సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 19 మేజర్ న్యూస్: అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణ రావు అన్నారు.శుక్రవారం ఐడిఓసీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో ఇసుక అక్రమ రవాణా అరికట్టడానికి తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి కిరణ్ ఖరే లతో కలిసి పోలీసు, రెవెన్యూ, టీజిఎండీసీ, గృహ నిర్మాణ, పంచాయతీ రాజ్ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఉచితంగా ఇసుకను అందించడం జరుగుతుందని అన్నారు. కొందరు అక్రమార్కులు ఇందిరమ్మ ఇళ్ల పేరుతో తప్పుడు పత్రాల ద్వారా ఇసుక అక్రమ రవాణా చేపట్టి అధిక ధరలకు విక్రయిస్తున్నారని తెలిపారు. అక్కడక్కడ పోలీసు, రెవెన్యూ శాఖల అధికారులు ఇసుక ట్రాక్టర్లను పట్టుకొని కేసులు నమోదు చేయడం జరుగుతుందని అయినప్పటికీ ఇసుక అక్రమ రవాణా జరుగుతుందని అక్రమ ఇసుక రవాణాను అరికట్టేందుకు పటిష్ఠ చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లు, ప్రభుత్వ కట్టడాలకు ఇసుక ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని ప్రభుత్వ రంగ సంస్థల కోసం ఇసుక రవాణా కు టీ.ఎస్.ఎం.ఐ.డి.సి ద్వారా అనుమతులు తీసుకోవాలని తెలిపారు.ఇసుకతో పాటు మట్టికి కూడా అనుమతులు ఇవ్వాలని నియోజకవర్గంలో పరిశ్రమల నిర్మాణానికి సైతం ఇసుక ఉచితంగా అందించాలని తెలిపారు.పంచాయతీ సెక్రటరీలు, ఇందిరమ్మ ఇళ్లకు అనుమతులు ఇవ్వాలని సూచించారు. శాయంపేట మండలం నుండి స్థానిక పంచాయతీ కార్యదర్శి నుండి అనుమతితో ఉచితంగా పొందాలన్నారు. వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని ఇసుక నిల్వలు ఏర్పాటు చేయడం జరిగిందనిప్రభుత్వం కేటాయించిన ధర ప్రకారం మాత్రమే అందించేలా చర్యలు చేపట్టాలని అన్నారు.ప్రత్యేకంగా పంచాయతీ సెక్రటరీలకు రశీదు పుస్తకాలు ఈ నెల 25 వ తేదీ వరకు



పంపిణీ చేయాలని మండలాలలో పోలీస్, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా విలేకరుల సమావేశం నిర్వహించాలని తెలిపారు. గ్రామ స్థాయిలో ప్రచారం వేయించాలని సూచించారు.ఇసుక అక్రమ రవాణాను అరికట్టడానికి ప్రభుత్వ యంత్రాంగం పటిష్ఠ చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. 24 నుండి ఇసుక రవాణా కు కూపన్లు అందిస్తామన్నారు. అక్రమ ఇసుక రవాణాను, ఇసుక డంపులపై కచ్చితంగా కేసుకు నమోదు చేయాలని అన్నారు.పంచాయతీ సెక్రెటరీలు గ్రామ స్థాయిలో, మండల స్థాయిలో ఎంపిడిఓలకు బాధ్యత అప్పగిస్తామని తెలిపారు.ఉదయం 6 నుండి సాయంత్రం 6 గంటలకు వరకు ఉచిత రవాణా కు అనుమతులు ఇస్తున్నామని స్పష్టం చేశారు. రెవిన్యూ, పోలీస్, పంచాయతీ రాజ్, రవాణా శాఖల అధికారులతో టాస్క్ ఫోర్స్ టీం ను ఏర్పాటు చేస్తామని తెలిపారు. గ్రామంలో ఇసుక అక్రమ రవాణా చేపడితే కట్టిన చర్యలు తీసుకుంటామని అవగాహనకు దండోరా వేయాలని అన్నారు.ఇసుక డంపులను జిల్లా కలెక్టర్ సమక్షంలో వేలం జరగాలని సూచించారు.యూరియా అక్రమంగా రవాణా జరుగుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని వ్యవసాయ అధికారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, మైనింగ్ ఎడి జయరాజ్, తహశీల్దార్లు, ఎంపిడిఓలు తదితరులు పాల్గొన్నారు.





# నిరాదరణ కలిగిన బాలలకు విద్య అందించడం ప్రాథమిక లక్ష్యం

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

హనుమకొండ సూర్య ప్రతినిధి, సెప్టెంబర్ 19, మేజర్ న్యూస్: నిరాదరణ కలిగిన బాలలకు విద్య అందించుట అందరి లక్ష్యమని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. శుక్రవారం వరంగల్ లోని ఎనుమాముల ఎన్టీఆర్ నగర్ నందు మండల ప్రాథమిక పాఠశాల ఆవరణంలో ఇతర రాష్ట్రాల నుంచి వరంగల్ కు వలస వచ్చి తల్లిదండ్రులతోపాటు విద్యా వసతులు లేకుండా ఉండి ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమంలో భాగంగా గుర్తించిన బాలలకు ఎడ్యుకేషనల్ కిట్ పంపిణీ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బద్రి నాయక్ అధ్యక్షతన నిర్వహించారు.ఆంటీ హ్యూమన్ ట్రాఫిక్కింగ్ యూనిట్ వరంగల్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ మాట్లాడుతూ ఆపరేషన్ ముష్కాన్ కార్యక్రమంలో భాగంగా పోలీసు, ఇతర శాఖల సహకారంతో బడి బయట ఉన్న పిల్లల్ని, బాల కార్మికులు మరియు నిరాదరణ కలిగిన పిల్లల్ని గుర్తించడం మరియు రెస్క్యూ చేయడం జరిగింది. అనంతరం వారి వారి తల్లిదండ్రులకు అప్పగించడం జరిగిందని తెలిపారు అయితే పూర్తిస్థాయి పునరావాసం పిల్లలకు జరగాలంటే వారికి విద్య అందించడమే ప్రాథమిక లక్ష్యం అని దానిలో భాగంగానే పాఠశాలలో బీహార్ , ఒరిస్సా ప్రాంతం నుంచి వచ్చిన సుమారు 62 మంది పిల్లల్ని మండల ప్రజా పరిషత్ పాఠశాలలో అడ్మిట్ చేసి వారికి కావలసిన పూర్తి సహకారాలను అందించినట్లు తెలిపారు. జీవితంలో ఉన్నతమైన లక్ష్యాలను పెట్టుకొని దాన్ని సాధించడానికి ప్రయత్నం చేయాలని దాన్ని సాధించడానికి చదువు అనేది ముఖ్య భూమిక పోషిస్తుందని తెలిపారు. పిల్లలందరూ ఒక లక్ష్యం తో చదువుకోవాలని సూచించారు. అదేవిధంగా పిల్లల్ని ఎవరైనా తల్లిదండ్రులు గాని ,వ్యాపారస్తులు గాని పనిలో పెట్టినట్టయితే చట్టరీత్యా వారి పైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు కార్యక్రమంలో వరంగల్ ఈస్ట్ జోన్ డిప్యూటీ కమిషనర్ పోలీస్ అంకిత్ కుమార్ హాజరై మాట్లాడుతూ వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఇటువంటి చొరవ తీసుకోవడం అనేది తెలంగాణ రాష్ట్రంలో ప్రథమం అని దీని కొనసాగింపుగా ఇతర వర్క్ సైట్లల్లో కూడా పిల్లలకందరికీ చదువుకునేలా పాఠశాలల్లో ఏర్పాటు చేయాలని దీనికి దిశగా ప్రయత్నం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో సాంఘిక సేవా సంస్థ వరంగల్ సహాయంతో పిల్లలకు ఉచితంగా బ్యాగులు పుస్తకాలు మరియు ఇతర సామాగ్రిని అందజేశారు. వలస వచ్చిన బాలల కొరకు ప్రత్యేకంగా డాన్ బాస్కో సహకారంతో ఇద్దరు టీచర్లను ఏర్పాటు చేశారు వారికి చదువు నేర్పించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో మామునుర్ ఏసీపీ వెంకటేష్ ,ఏనుమాముల ఎస్హెచ్ఓ సురేష్ కుమార్, ఆంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ ఇన్స్పెక్టర్ జె శ్యాంసుందర్, చైల్ వెల్ఫేర్ కమిటీ చైర్పర్సన్ వి వసుధ ,ఎఫ్ఎం సాంఘిక సేవా సంస్థ డైరెక్టర్ సిస్టర్ సహాయ, డాన్ బాస్కో ఎన్జీవో ఫాదర్ కోసి ,సంస్థ కోఆర్డినేటర్లు ఎర్ర శ్రీకాంత్, బత్తుల కరుణ ,ఎం అజయ్ కుమార్ యాంటీ హ్యూమన్ ట్రాఫిక్ యూనిట్ సిబ్బంది ఎస్ ఐ సుధాకర్, శ్రీనివాస్ ,రామారావు, భాగ్యలక్ష్మి సమయుద్దిన్, పాషా మరియు ఏనుమాముల పి స్ ఎస్ ఐ లు రాజు, రాజు, సిబ్బంది, తదితరులతోపాటు పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.









# సురేఖమ్మ... నువ్వు సల్లంగుండాలె!



మొదటి పేజీ తరువాయి..

రాష్ట్ర దేవాదాయ శాఖ పరిధిలో విధి నిర్వహణలో మరణించిన కుటుంబాలకు డెత్ గ్రాట్యూటీని శుక్రవారం రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అందజేశారు. అయితే, డెత్ గ్రాట్యూటీ ఇచ్చినందుకు దేవాదాయ శాఖ మంత్రి సురేఖకి బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం తన పేషీలో 20 బాధిత కుటుంబాలకు రూ. కోటి ఐదు లక్షలు స్వయంగా ఇచ్చారు. విధి నిర్వహణలో చనిపోయిన ఆరుగురు ఎండోమెంటు ఉద్యోగుల కుటుంబాలకు, రీటైర్ అయిన ఉద్యోగులకు, ఉపనయనం బెనిఫిట్స్, ఎడ్యుకేషన్ లోన్ సంబంధిత సాయాలను అందజేశారు. అయితే, ఈ గ్రాట్యూటీ ప్రక్రియను వేగవంతం చేసి, తమకు గ్రాట్యూటీ ఫండ్ త్వరితగతిన వచ్చేందుకు సాయం చేసిన మంత్రి సురేఖకు బాధిత కుటుంబీకులు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ ఎండోమెంటు ఉద్యోగులకు ఎటువంటి కష్టం వచ్చినా తాను ఎల్లవేళలా అండగా ఉంటానని భరోసానిచ్చారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాల బాగోగులను మంత్రి సురేఖ స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బాధిత మహిళలు మంత్రితో తమ సమస్యలు చెప్పుకుంటూ వాపోయారు. డ్యూటీలో తమ భర్త చనిపోవడంతో తమ కుటుంబాలు ఆర్థికంగా చితికిపోతున్నాయని మంత్రి దృష్టికి పలువురు మహిళలు తీసుకొచ్చారు. అయితే, ఆర్థిక ఇబ్బంది ఉన్న మహిళలకు అండగా నిలిచేందుకు ఏదైనా మార్గాలను అన్వేషించి, తగు న్యాయం చేయాలని ఎండోమెంటు ఉన్నతాధికారులను ఆదేశించారు. దేవాదాయ శాఖ కోసం సేవలు అందిస్తున్న క్రమంలో మరణించిన వారి కుటుంబాలకు కేవలం గ్రాట్యూటీ ఇచ్చి సరిపెట్టొద్దని, ఎక్కడ ఏ విధంగా సాధ్యమైనా మన బాధ్యతగా సాయం చేయాల్సిన అవసరం ఉందని మంత్రి సురేఖ గుర్తు చేశారు. మంత్రి సురేఖ స్పందనకు బాధిత మహిళలు కన్నీరు పెడుతూ భావోద్వేగానికి గురయ్యారు. వారిని మంత్రి సురేఖ ఓదార్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రిన్స్ పల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, అడిషనల్ కమిషనర్ కృష్ణవేణి, వెంకటేశ్, రామకృష్ణరావు, పీఎస్ సోమరాజు, ఓఎస్డీ సుమంత్ తదితరులు పాల్గొన్నారు.

# మెరుగైన వైద్య సేవలందించాలి

### ఇంచార్జ్ కలెక్టర్ పింకేష్ కుమార్

జనగామ జిల్లా సూర్యప్రతినిధి, సెప్టెంబర్ 19, మేజర్ న్యూస్: నిరుపేదలకు వైద్య సేవలు అందించడం పట్ల డాక్టర్ లు బాధ్యత యుతం గా వ్యవహారించాలని ఇంచార్జ్ కలెక్టర్ పింకేష్ కుమార్ అన్నారు. శుక్రవారం ఓబుల్కేశ్వపూర్ పీహెచ్సి ని ఇంచార్జ్ కలెక్టర్ పింకేష్ కుమార్ ఆకస్మిక తనికి చేశారు. ముందుగా డ్యూటీ డాక్టర్ ల రిజిస్టర్, ఒపీ, ఇన్ పేషంట్ తదితర రిజిస్టర్ లను పరిశీలించారు. స్వస్థ నారీ సశక్తి పరివార్ అభయాన్ ప్రోగ్రామ్ లో భాగంగా శుక్రవారం పిఎచ్సీ లో ప్రముఖ డెంటల్ డాక్టర్ చే ఎస్పెషాలిటీ రోజు నిర్వహిస్తున్న క్లినిక్ ని ఇంచార్జ్ కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్బంగా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడుతూ ఒపీ సేవలు ప్రతీ గ్రామంలో అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇన్ పేషెంట్స్, ఏఎన్సి కేసులతో మాట్లాడి పిహెచ్సి లో అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు.పీహెచ్సి ఆవరణ అంత పరిశుభ్రం గా ఉండాలన్నారు. కార్యక్రమం లో డి ఎం హెచ్ ఓ మల్లిఖార్జున రావు, డ్యూటీ డాక్టర్ లు పాల్గొన్నారు







## ఉద్యోగ ప్రస్థానంలో ఉత్తమ సేవలందిస్తే

# చిరస్థాయిగా నిలిచిపోతారు



**పదవి విరమణ అనంతరం ప్రశాంత జీవితం గడపాలి**

**ఎంఈఓ ఊరుగొండ ఉప్పలయ్య సేవలు మరువలేనివి**

**సర్వేపల్లి రాధాకృష్ణ విగ్రహం ఏర్పాటు చేయడం హర్షనీయం**

**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**ఎంఈఓ ఉప్పలయ్య పదవి విరమణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే**

**డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ విగ్రహవిష్కరణ**



గణపురం,రూరల్ సెప్టెంబర్ 19 మేజర్ న్యూస్ సూర్య: ఉద్యోగ ప్రస్థానంలో ఉత్తమ సేవలందిస్తే చిరస్థాయిగా నిలిచిపోతారని పదవి విరమణ అనంతరం ప్రశాంత జీవితం గడపాలని ఎంఈఓ ఊరుగొండ ఉప్పలయ్య గౌడ్ సేవలు మరువలేనివని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శుక్రవారం గణపురం ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఎంఈఓ ఊరుగొండ ఉప్పలయ్య గౌడ్ పదవి విరమణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా పదవీ విరమణ పొందుతున్న ఎంఈఓ ఊరుగొండ ఉప్పలయ్య రాజలక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో పాఠశాల కాంప్లెక్స్ ఆవరణలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ విగ్రహం ఏర్పాటు చేయగా ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సన్మానోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉపాధ్యాయునిగా ప్రధానోపాధ్యాయులుగా ఎంఈఓ గా 39 సంవత్సరాలు సేవలందించడం గొప్ప విషయమన్నారు. తన ఉద్యోగ



ప్రస్థానంలో విద్యార్థులను గొప్పగా తీర్చిదిద్దిన ఘనత ఉప్పలయ్యకు దక్కుతుందన్నారు. పదవి విరమణ అనంతరం కుటుంబంతో ప్రశాంత జీవితం గడపాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. అనంతరం ఎంఈఓ దంపతులను ఘనంగా సన్మానించారు. పదవి విరమణ సందర్భంగా వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు



అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్ భూపాలపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కట్కూరి శ్రీనివాస్ పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు రేగూరి సుబాకర్ రెడ్డి గణపురం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేసు సతీష్ కుమార్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు దూలం కుమారస్వామి గౌడ్ జిల్లా విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు బోనాల రాజమౌళి మాజీ ఎంపీపీ వడ్లకొండ నారాయణ గౌడ్ మాజీ వైస్ ఎంపీపీ విడిదినేని అశోక్ కాంగ్రెస్ మండల అధికార ప్రతినిధి మామిండ్ల మల్లికార్జున్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## బతుకమ్మ ప్రారంభోత్సవ వేడుకల ఏర్పాట్లు త్వరగా పూర్తి చేయాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**ఈనెల 21వ తేదీన వెయ్యి స్తంభాల దేవాలయం వద్ద బతుకమ్మ ప్రారంభోత్సవ వేడుకలు**

**హాజరు కానున్న మంత్రులు**

హనుమకొండ సూర్య ప్రతినిధి, సెప్టెంబర్ 19 మేజర్ న్యూస్: బతుకమ్మ ప్రారంభోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లను సిద్ధం చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో బతుకమ్మ ప్రారంభోత్సవ వేడుకల ఏర్పాట్లు, నిర్వహణపై మున్సిపల్, రెవెన్యూ, పోలీస్, ఇతర శాఖల అధికారులతో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ , జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ ఏనుగు నరసింహారెడ్డిలతో కలిసి జిల్లా కలెక్టర్ సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ఈనెల 21వ తేదీన హనుమకొండలోని చారిత్రక దేవాలయమైన వేయి స్తంభాల ఆలయం వద్ద రాష్ట్రస్థాయి బతుకమ్మ ప్రారంభోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. విద్యుత్తు లైట్లు, సౌండ్ సిస్టం, తాగునీరు, పోలీస్ బందోబస్తు, పారిశుద్ధ్య నిర్వహణ, తదితర అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలన్నారు. ప్రారంభోత్సవ వేడుకలకు రాష్ట్ర మంత్రులు జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, ధనసరి అనసూయ సీతక్క, పలువురు ఎమ్మె ల్యేలు, ఇతర ప్రముఖులు పాల్గొననున్నారని పేర్కొన్నారు. సమావేశం లో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, జిల్లా పర్యాటక శాఖ అధికారి శివాజీ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ప్రణాళికబద్ధంగా స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ చేపట్టాలి

**రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**

**స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ పై డీఈవోలు, ఈఆర్ ఓ లతో జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించిన సీఈఓ**




వరంగల్, సెప్టెంబర్ 19, మేజర్ న్యూస్ సూర్య: ప్రణాళిక బద్ధంగా స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ చేపట్టాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ పై జిల్లా కలెక్టర్లు, డీఈవోలు, ఈఆర్ ఓ లతో రాష్ట్ర ఎన్నికల సంఘం సీఈఓ సుదర్శన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ చాహత్ బాజ్ పాయి, ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి లు వీసి లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఎస్.ఐ.ఆర్ నిర్వహణ కంటే ముందు ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో 2002 ఎస్.ఐ.ఆర్ డేటా ను 2025 ఎస్.ఎస్.ఆర్ డేటా తో సరిపోల్చు కోవాలని ఈ రెండు జాబితాలో కామన్ గా ఉన్న పేర్లు మినహాయించి 2002 తర్వాత ఓటరుగా నమోదైన వారి వివరాలను క్షేత్రస్థాయిలో మరోసారి ధృవీకరించాల్సి ఉంటుందని తెలిపారు.ఎస్.ఐ.ఆర్ నిర్వహణ పై మాస్టర్ ట్రైయినర్ల ద్వారా బూత్ స్థాయి సిబ్బందికి సంపూర్ణ అవగాహన కల్పించాలని అన్నారు. బీహార్, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల్లో ఇటీవల ఎస్.ఐ.ఆర్ చేయడం జరిగిందని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో రిటర్నింగ్ అధికారి, ఏఈఆర్ఓ, డిప్యూటీ తహసిల్దారులు, బి.ఎల్.ఓ సూపర్వైజర్లతో రెగ్యులర్ గా సమావేశాలు నిర్వహించాలని, ప్రతిరోజు లక్ష్యాలను నిర్దేశించుకోని ఎస్.ఐ.ఆర్ చేపట్టేలా కార్యాచరణ తయారు చేయాలని అన్నారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ కు చర్యలు తీసుకోవడం జరుగుతున్నదని తెలిపారు. ఓటరు జాబితాలను సరి పోల్చే ప్రక్రియను ఈఆర్ ఓ లు, ఎన్నికల విభాగం అధికారుల సమన్వయంతో వేగవంతం చేస్తామని తెలిపారు. సమావేశంలో ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, రెవెన్యూ డివిజనల్ అధికారులు సత్య పాల్ రెడ్డి, ఉమారాణి , తహసిల్దార్లు ఇక్బాల్, విజయ్ సాగర్, రవిచంద్ర రెడ్డి కలెక్టరేట్ ఎన్నికల విభాగం డిటి రంజిత్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





## కేయూ బాలికల ఇంజినీరింగ్ కాలేజీలో

# బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న ఎంపీ డా.కడియం కావ్య

### విద్యార్థినిలతో కలిసి బతుకమ్మ ఆడిన వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య



హనుమకొండ టౌన్, సెప్టెంబర్ 19 ,మేజర్ న్యూస్ సూర్య: కాకతీయ యూనివర్సిటీ బాలికల ఇంజనీరింగ్ కళాశాలలో బతుకమ్మ సంబరాలు శుక్రవారం ఉత్సాహం గా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య విద్యార్థినిలతో కలిసి బతుకమ్మ ఆడారు. ఈ సందర్భంగా వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ పువ్వులను పూజించే తెలంగాణ ఆత్మగౌరవ పండుగ బతుకమ్మ అని అన్నారు. ప్రపంచంలోనే ఆడ బిడ్డలు పువ్వులను పూజించే సంస్కృతి మన రాష్ట్రంలోనే ఉందన్నారు. రాణి రుద్రమదేవి, సమ్మక్క–సారక్క, చాకలి ఐలమ్మల ధైర్యసాహసాలు ఓరుగల్లు ప్రతీకలుగా నిలిచాయని గుర్తుచేశారు. విద్యార్థినులు అనుకున్నది సాధించాలంటే క్రమశిక్షణ, కష్టపడి చదవడం అవసరమని ఎంపీ ప్రోత్సహించారు. సోషల్ మీడియా వినియోగం, ఏఐ టెక్నాలజీల పట్ల బాలికలు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. విద్యార్థినుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎంపీ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## శ్రీనివాస్ తిపిరిశెట్టికి గౌరవ డాక్టరేట్



హనుమకొండ, సెప్టెంబర్ 19, మేజర్ న్యూస్: న్యూఢిల్లీకి చెందిన ప్రపంచ సంప్రదాయ మరియు పరియావరణ పరిరక్షణ సేవా సంస్థ ( డబ్ల్యూసిపిఈపిసి )వారు శ్రీనివాస్ తిపిరిశెట్టికి గౌరవ డాక్టరేట్ అవార్డు ఇవ్వడం జరిగింది. అవార్డు ను శుక్రవారం మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ చేతుల మీదుగా అందుకున్నారు. ప్రపంచ సంప్రదాయ మరియు పర్యావరణ పరిరక్షణ సేవా సంస్థ ద్వారా ప్రతి సంవత్సరంసామాజిక సేవా రంగాల్లో సేవా దృక్పథంతో కార్యక్రమాలు చేయు వివిధ సామజిక ఉద్యమ నాయకుల సమాచారం సేకరించి అట్టి సామజిక ఉద్యమ నాయకులకు సమాచారం ఇచ్చి ఉద్యమకారులు పూర్తి వివరాలు సంస్థ నియమాల ప్రకారం పంపమని కోరుతారు. ఇలా పలు విభాగాల నుండి దేశ వ్యాప్తంగా ఉన్న వివిధ సామజిక ఉద్యమ నాయకులు పంపిన దరఖాస్తులను పరిశీలన చేసి సంస్థ నియమాల ప్రకారం సేవలు చేసిన సామజిక ఉద్యమకారులకు సంస్థ ద్వారా గౌరవ డాక్టరేట్స్ అవార్డును ప్రకటించటం జరుగుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రము నుండి శ్రీనివాస్ తాను చేసిన సేవలు ఆధారాలతో సంస్థకు దరఖాస్తు చేయడం జరిగింది. దరఖాస్తును పరిశీలన చేసిన సంస్థ 2025 సంవత్సరమునకు తెలంగాణ రాష్ట్రము నుండి శ్రీనివాస్ తిపిరిశెట్టి గత 25 సంవత్సరముల నుండి వివిధ సామజిక రంగాల్లో చేసిన సామజిక సేవలు గుర్తించి అట్టి సేవలు సంస్థ నియమాలకు అనుకూలంగా ఉన్నందున గౌరవ డాక్టరేట్ అవార్డు 2025ను ఇస్తున్నట్టు 2025 ఆగస్టు 28న ప్రకటించారు. సమాచారం శ్రీనివాస్ తిపిరిశెట్టికి ఇచ్చి నేరుగా న్యూ ఢిల్లీ రావాలసిందిగా కోరారు. సమయ భావం వల్ల సంస్థ కార్యాలయం వెళ్లలేని వారికి నేరుగా పోస్ట్ ద్వారా తమ నివాసానికి పంపించడం జరుగుతుందని తెలిపారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ తిపిరిశెట్టి మాట్లాడుతూ గత 25 ఏండ్లుగా చేసిన సామాజిక సేవలను గుర్తించి గౌరవ డాక్టరేట్ అవార్డు 2025కు నన్ను ఎంపిక చేసి అవార్డు ఇచ్చిన ప్రపంచ సంప్రదాయ మరియు పర్యావరణ పరిరక్షణ సేవా సంస్థ న్యూఢిల్లీ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.గౌరవ డాక్టరేట్ అవార్డును ఈటల రాజేందర్ ఎంపీ మల్కాజిగిరి గారి చేతులమీదుగా తీసుకోవడం చాలా ఆనందంగా ఉందని శ్రీనివాస్ తెలిపారు.గౌరవ డాక్టరేట్ అవార్డు 2025 పొందిన శ్రీనివాస్ తిపిరిశెట్టి కుటుంబ సభ్యులు,బంధు మిత్రులు, శ్రేయోభిలాషులు అభినందనలు తెలిపారు.



### సెప్టిక్ ట్యాంక్ ల క్లీనింగ్ కు

# ప్రణాళిక లు సిద్ధం చేయండి

### బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్

### ఆస్కీ ప్రతినిధులతో సెప్టిక్ ట్యాంక్ ల క్లీనింగ్ పై సమీక్ష

వరంగల్ టౌన్, సెప్టెంబర్ 19, మేజర్ న్యూస్ సూర్య: నగర వ్యాప్తం గా సెప్టిక్ ట్యాంక్ ల క్లీనింగ్ కు ప్రణాళిక లు సిద్ధం చేయాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు.శుక్రవారం అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా (ఆస్కీ) ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశం లో కమిషనర్ పాల్గొని సమర్థవంతం గా చేపట్టుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ చట్టం - 2016 ప్రకారం ప్రజల ఆరోగ్య సంరక్షణ దృష్ట్యా నగరం లోని గృహ వాసులు ప్రతి 3 సంవత్సరాల ఒకసారి ఖచ్చితం గా సెప్టిక్ ట్యాంక్ ను శుభ్రం చేసుకోవాల్సిన అవసరం ఉందని అందుకు అనుగుణం గా బల్దియా పరిధి లోని అమ్మవారి పేట లో 150 కే ఎల్ డి సామర్థ్యం తో ఫీకల్ స్లడ్జ్ ట్రీట్మెంట్ ప్లాంట్ (ఎఫ్ ఎస్ టి పి) ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అందుకు అనుగుణం గా ఆస్కీ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని ఆదేశించారు. కార్యక్రమం లో ఆస్కీ ప్రతినిధులు డా.రాజమోహన్ రెడ్డి అవినాష్ , స్నేహలత తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఓపెన్ పరీక్షకు అన్ని ఏర్పాట్లు

### అధికారులతో అదనపు కలెక్టర్ సమీక్ష

ములుగు, సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 19 (మేజర్ న్యూస్): సెప్టెంబర్ నెల 22 నుండి 28 తేది వరకు జిల్లాలో జరిగే ఓపెన్ ఎస్ ఎస్ సి, ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలు నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ సిహెచ్ మహేందర్ జి అధికారులను ఆదేశించారు. శుక్రవారం అదనపు కలెక్టర్ తన చాంబర్ నుండి విద్యాశాఖ, సంబంధిత అధికారులతో పరీక్షల నిర్వహణపై గూగుల్ మీట్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్బంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కేంద్రం లోని మాడల్ స్కూల్ బండారుపల్లిలో పరీక్ష సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని, పదవతరగతి కి సంబంధించి సెంటర్ నందు 60 మంది విద్యారులు, ఇంటర్మీడియట్ కు సంబంధించి సెంటర్ నందు 106 మంది అభ్యర్థులు పరీక్ష రాస్తున్నారని తెలిపారు. ఉదయం 9:30 నుండి 12 గంటల వరకు, మధ్యాహ్నం 2.30 నుండి 5 గంటల వరకు పరీక్షలు జరుగుతాయని తెలిపారు. పరీక్షా కేంద్రం వద్ద త్రాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్ సదుపాయం ఏర్పాటు చేయాలన్నారు. సెంటర్ల దగ్గరలో ఉన్న జిరాక్స్ సెంటర్లను మూసివేయి0చాలన్నారు. పరీక్షల్లో ఎలాంటి కాపీయింగ్ జరగకుండా బందోబస్తు చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్షల నిర్వహణకు చీఫ్ సూపరింటెండెంట్లు, ఎన్విజిలేటర్లు శిక్షణ ఏర్పాటు చేయాలన్నారు. అభ్యర్థులను పరీక్షా కేంద్రాలకు చేరవేసేందుకు ఆర్టీసీ బస్సులు సిద్ధంగా ఉండాలని, 9 గంటల లోపు అభ్యర్థులు పరీక్ష కేంద్రానికి చేరుకోవాలన్నారు. అభ్యర్థులు వారి హాల్ టికెట్లు ఆన్లైన్ లో డౌన్లోడ్ చేసుకోవాలన్నారు. పరీక్ష జరిగిన సమయంలో ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులు తీసుకు రాకుడదని, పరీక్షలు పూర్తయ్యే వరకు గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులకు ఆదేశించారు. పరీక్షా కేంద్రాల దగ్గర ఆశ వర్కర్లు, ఏఎన్ఎంలు మెడికల్ కిట్స్



తో అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలన్నారు. ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా పరీక్షలు ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించేలా రెవిన్యూ, విద్య, వైద్య, పోలీసు శాఖ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ నుండి జిల్లా విద్యాశాఖ అధికారి సిద్ధార్థ రెడ్డి, అడిషనల్ కమిషనర్ ఫర్ గవర్నమెంట్ ఎగ్జామ్స్ జయదేవ్, పోలీసు శాఖ నుండి ఇన్స్పెక్టర్ సురేష్, జిల్లా పౌర సంబంధాల అధికారి రఫీక్, తపాలా శాఖ నుండి, ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ నుండి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ నుండి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు

### కాటారం డీఎస్పీ సూర్యనారాయణ

### గంజాయి కేసులో నలుగురు అరెస్టు

మల్హర్, సెప్టెంబర్ 19 మేజర్ న్యూస్ సూర్య : అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కొత్త చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని కాటారం డీఎస్పీ సూర్యనారాయణ హెచ్చరించారు. శుక్రవారం మండలంలోని గట్టుపల్లి లో 1–230కేజి గంజాయితో పట్టుబడిన నలుగురు నిందితుల వివరాలను కాటారం డీఎస్పీ సూర్యనారాయణ, సిఐ నాగార్జున రావు వివరాలు వెల్లడించారు. మండలంలోని గట్టుపల్లి లోని మూసివేసిన ప్రభుత్వ స్కూల్ లో నిషేధిత గంజాయి రవాణా చేసి విక్రయిస్తున్నట్లు అందిన పక్క సమాచారం మేరకు కొయ్యూరు ఎస్ఐ వడ్లకొండ నరేష్, తమ సిబ్బంది తో నలుగురు యువకులను పట్టుకుని విచారించగా 1.230 కేజీల గంజాయి దొరికినట్లు తెలిపారు. నిందితుల్లో ఇద్దరు గంజాయిని ఒడిశా లోని మారుమూల ప్రాంతం నుండి తక్కువ ధరకు కొనుగోలు చేసి కొంత సేవించి మిగిలిన దాన్ని చిన్న ప్యాకెట్లుగా చేసి మరో ఇద్దరి ద్వారా విక్రయిస్తున్నట్లు తెలిపారు. నిందితుల వద్ద గంజాయి విలువ రూ 61,500/- ఉంటుందని గంజాయితో పాటు ఒక మొబైల్ ఫోన్ ను స్వాధీనం చేసుకుని కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. నిషేధిత గంజాయి రవాణా చేసి విక్రయిస్తున్న నిందితులను పట్టుకోవడంలో కీలకంగా వ్యవహరించిన కొయ్యూరు ఎస్ఐ వడ్లకొండ నరేష్, ఎస్ఐ 2రాజన్ కుమార్, పోలీస్ సిబ్బందిని డీఎస్పీ అభినందించారు.

# ఆరోగ్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్, సెప్టెంబర్ 19, మేజర్ న్యూస్ సూర్య: ఆరోగ్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. శుక్రవారం ఏరీక్షన్ టిపిఏ హైదరాబాదు వారి ఆధ్వర్యంలో ఇంటిగ్రో హాస్పిటల్ హైదరాబాదు, ప్రమోద హాస్పిటల్, హన్మకొండ సౌజన్యంతో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ సెర్ప్ వరంగల్ లో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి






,వారి కుటుంబ సభ్యులకు ఏర్పాటుచేసిన ఉచిత ఆరోగ్య శిబిరానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సిబ్బంది అందరు క్యాంపును సద్వినియోగం చేసుకుని ఆరోగ్య నియమాలను పాటిస్తూ కుటుంబ సభ్యుల ఆరోగ్యాన్ని కూడా జాగ్రత్త గా చూసుకోవాలని తెలిపారు. ఆరోగ్యవంతమైన జీవితాని గడపాలని అప్పుడే సిబ్బంది అందరు ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేసే క్రమంలో సిబ్బంది ముఖ్యపాత్ర వహిస్తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో కార్డియాలజీ, యురాలజీ, వస్కులర్ సర్జరీ జనరల్ మెడిసిన్, ఈసిజి, ఆర్బిఎస్, బిపి, 2డి ఇకో వంటి పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా గ్రామీణా భివృద్ధి అధికారి రామిరెడ్డి, అదనపు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి, వివిధ హాస్పటల్ కు చెందిన డాక్టర్లు సందీప్, లిల్లీ, విష్ణు వర్ధన్ పవన్ సెర్ప్ సిబ్బంది, డిపిఎంలు, ఏపి ఎంలు, సిసి లు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.







## ప్రణాళిక ప్రకారం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ చేపట్టాలి

### రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి




హనుమకొండ సూర్య ప్రతినిధి, సెప్టెంబర్ 19, మేజర్ న్యూస్: ప్రణాళిక ప్రకారం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ చేపట్టాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఎన్నికల సంఘం కార్యాలయం నుండి స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో అదనపు సీఈఓ లోకేష్ కుమార్ తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రణాళిక ప్రకారం ఓటర్ జాబితా పై స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ చేపట్టాలని అన్నారు. ఎస్.ఐ.ఆర్ నిర్వహణ కంటే ముందు ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో 2002 ఎస్.ఐ.ఆర్ డేటా ను 2025 ఎస్.ఎస్.ఆర్ డేటాతో పరిశీలన చేసుకోవాలని తెలిపారు. ఈ రెండు జాబితాలో కామన్ గా ఉన్న పేర్లు మినహాయించి 2002 తర్వాత ఓటరుగా నమోదైన వారి వివరాలను క్షేత్రస్థాయిలో మరోసారి ధృవీకరించాల్సి ఉంటుందని అన్నారు. ఎస్.ఐ.ఆర్ నిర్వహణ పై మాస్టర్ ట్రైనర్ల ద్వారా బూత్ స్థాయి సిబ్బందికి సంపూర్ణ అవగాహన కల్పించాలని తెలిపారు. కేంద్ర ఎన్నికల సంఘం సూచన మేరకు బీహార్, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల్లో ఇటీవల ఎస్.ఐ.ఆర్ చేయడం జరిగిందని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో రిటర్నింగ్ అధికారి, ఏఈఆర్ఓ, డిప్యూటీ తహసిల్దారులు, బి.ఎల్.ఓ, సూపర్ వైజర్లుతో క్రమం తప్పక సమావేశాలు నిర్వహించాలని పేర్కొన్నారు. ప్రతిరోజు లక్ష్యాలను నిర్దేశించుకొని ఎస్.ఐ.ఆర్ పూర్తి చేసేలా కార్యాచరణ తయారు చేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ కె .నారాయణ జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అట్రాసిటీ కేసుల పరిష్కారానికి ప్రత్యేక చొరవ

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ , సెప్టెంబర్ 19 ,మేజర్ న్యూస్ సూర్య: ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపాలని బాధితులకు సత్వర న్యాయం చేకూర్చాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదసంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో అట్రాసిటీ కేసుల పెండింగ్, పురోగతిపై అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్వివిధ అంశాలపై చర్చించి కేసుల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. సమావేశంలో భాగంగాజిల్లా సాంఘిక సంక్షేమ అధికారి భాగ్యలక్ష్మి, గత సమావేశంలో చర్చించి తీసుకొన్న చర్యల గురించి వివరిస్తూ, ప్రస్తుతం 26 కేసులు పెండింగ్ లో ఉన్నాయని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ పెండింగ్ ట్రయల్ కేసుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టిని సారించాలని సూచించారు. క్షేత్ర స్థాయిలో అట్రాసిటీ అంశాలతో ముడిపడి ఉన్న సంఘటనల గురించి ఎప్పటికప్పుడు తమ దృష్టికి తేవాలని అన్నారు. ప్రతీ నెల తప్పనిసరిగా గ్రామాల్లో సివిల్ రైట్స్ డే నిర్వహించే సమావేశానికి తహసీల్దార్, ఎస్హెచ్ఓలు సంబంధిత శాఖల అధికారులు హాజరవ్వాలని కలెక్టర్ తెలిపారు. గ్రామాల్లో గుడుంబా, గంజాయి అరికట్టుటకు ఎక్సైజ్ అధికారులు శ్రద్ధ పెట్టాలని పేర్కొన్నారు. కళాజాత బృందాల ద్వారా ప్రజల్లో అవగాహన





కల్పించాలని అన్నారు.ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సమావేశంలో సభ్యులు లేవనెత్తిన అంశాలను పరిగణలోకి తీసుకుని సమస్యలు పరిష్కార దిశగా కృషి చేస్తామని కలెక్టర్ అన్నారు. ఏసీపీ శుభం ప్రకాష్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులకు సంబంధించిన ఘటనలు చోటుచేసుకున్నప్పుడు పోలీస్ శాఖ తరపున బాధితులకు తప్పనిసరిగా పూర్తి న్యాయం జరిగేలా కృషి చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు బి(రు మహేందర్ మాట్లాడుతూ ప్రతినెలా సివిల్ రైట్స్ డే అధికారులు అందరు పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు విషయంలో ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యేలా చూడాలని, నల్లబెల్లిలో ఎమ్మార్వో, ఆర్ ఐ ల మధ్య నెలకొన్న అంశంపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని తెలిపారు. అలాగే ఎస్సీ ఎస్టీలకు మానిటరీ బెనిఫిట్స్ త్వరగా వచ్చేలా చూడాలని కోరారు. అందుకు జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి చర్యలు తీసుకుంటామన్నారు. సమీక్ష లో జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ చాహత్ బాజ్ పాయి, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జడ్పీ సీఈవో రాం రెడ్డి, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి సౌజన్య , సహాయ ఎక్సైజ్ సూపరింటెండెంట్ మురళి , డీఈఓ రంగయ్య నాయుడు, డిడబ్ల్యుఓ రాజమణి, ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి , ఉమారాణి, ఏసీపీ లు రవీందర్, వెంకటేష్ ఎస్ హెచ్ వో లు, విజిలెన్సు, మానిటరింగ్ కమిటీ సభ్యులు బి(రు మహేందర్, చిన్న స్వామి, యాదగిరి, మహేందర్, విజయకుమార్, తదితరులు పాల్గొన్నారు.

### భవిష్యత్ అవసరాల కోసం ఎస్పివిని కొనసాగించండి



వరంగల్ టౌన్, సెప్టెంబర్ 18 మేజర్ న్యూస్ సూర్య: భవిష్యత్ అవసరాల కోసం ఎస్ పి వి నీ కొనసాగించాలని స్మార్ట్ సిటీ మిషన్ డైరెక్టర్ రాజీవ్ శర్మ అన్నారు. శుక్రవారం కేంద్ర ప్రభుత్వ గృహనిర్మాణ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో న్యూ డిల్లీ నుండి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో నగరం నుండి కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ వర్చువల్ గా పాల్గొన్నారు. ఈ సందర్భం గా మిషన్ డైరెక్టర్ మాట్లాడుతూ స్మార్ట్ సిటీ ప్రాజెక్టులో భాగంగా ప్రాజెక్ట్ లో మిగిలిపోయిన పనులను పూర్తి చేయడానికి గడువును డిసెంబర్ వరకు పొడిగించిన నేపథ్యంలో ఇప్పటివరకు స్మార్ట్ సిటీ లో భాగం గా నగరం లో చేపట్టిన వివిధ అభివృద్ధి పనుల స్టేటస్ ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ కొన్ని అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని వాటిని త్వరలోనే పూర్తి చేయడం జరుగుతుందని ఆయా పనుల ప్రోగ్రెస్ ను కమిషనర్ వివరించారు. అనంతరం మిషన్ డైరెక్టర్ మాట్లాడుతూ జీ డబ్ల్యూ ఎస్ సి సి ఎల్ లో భాగం గా కొనసాగుతున్న ఎస్ పి వి (స్పెషల్ పర్పస్ వెహికల్)ను భవిష్యత్ అవసరాల కోసం కొనసాగించాలని కమిషనర్ కు సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో స్మార్ట్ సిటీ పి ఎం సి ఆనంద్ ఓలేటి తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణాను నియంత్రించాలి





### దళారులు అధికారులు కుమ్మక్కు

### కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా రాస్తారోకో

### స్థానిక తహసిల్దార్ కు వినతి పత్రం

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్

టేకుమట్ల సెప్టెంబర్ 19 మేజర్ న్యూస్ సూర్య : జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని చలి వాగు, మానేరు వాగు పరివాహక ప్రాంతం నుంచి తరలి పోతున్న అక్రమ ఇసుక రవాణాను అరికట్టడంలో సంబంధిత అధికారులు పూర్తిగా విఫలమయ్యారని, అక్రమ ఇసుక రవాణాలను నియంత్రించాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం టేకుమట్ల మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో ఇసుక అక్రమ రవాణాను నిరసిస్తూ ధర్నా రాస్తారోకో చేశారు. అనంతరం స్థానిక తహసిల్దార్ కె విజయలక్ష్మి కి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రకృతి సిద్ధమైన చలివాగు మానేరు వాగు పరివాహక ప్రాంతం నుంచి ఇసుక రవాణా నిమిత్తం టేకుమట్ల మండల కేంద్రంలోని సమీప వాగు నుంచి అనుమతులు ఉన్నాయని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు సంబంధిత తహసిల్దార్ కార్యాలయం నుంచి అనుమతి పత్రాలు పొంది ఇసుక రవాణా చేసుకోవాలని ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారని, అట్టి విషయాన్ని విస్మరించి ఇసుక అక్రమ రవాణాకు పాల్పడే వ్యక్తులు, మధ్య దళారులు ఇదే అదునుగా భావించి సంబంధిత అధికారులతో కుమ్మక్కై నిబంధనలకు విరుద్ధంగా, రోజుకు రెండు ట్రిప్పులు పర్మిషన్లు తీసుకుని అక్రమార్జనే ధ్యేయంగా అనేక ఇసుక ట్రిప్పులు కొడుతూ అక్రమ రవాణాకు పాల్పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వాస్తవమైన ఇందిరమ్మ ఇళ్ల లబ్దారులకి పర్మిషన్లు ఇవ్వాలని, నియోజకవర్గంలోని అన్ని మండలాల లబ్ధిదారుల కోసం టేకుమట్ల క్వారీకి ఇసుక ట్రాక్టర్లు రాకుండా చిట్యాల మొగుళ్లపల్లి, రేగొండ మండలాల్లో ఉన్న వాగులకు కూడా క్వారీలు మంజూరు ఇవ్వాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి వైనాల రవీందర్, యూత్ కాంగ్రెస్ మాజీ జిల్లా అధ్యక్షులు బండ శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దొంతుల శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నాంపల్లి వీరేశం, కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు పెరుమాళ్ళ క్రాంతి, కోరే చందు, అల్లం ఓదేలు, గజ్జి రమేష్, వెంకటేశ్వర్లు, నాన వేణి రాజు, వైనాల యశ్వంత్ , కొలుగూరి అనిల్, నూనేటి రమేష్, బొల్లెపల్లి శ్రీకాంత్, ఆయా గ్రామాల గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



# మృతుని కుటుంబానికి పలువురు పరామర్శ



చిట్యాల, సెప్టెంబర్ 19 మేజర్ న్యూస్: రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మండల కేంద్రానికి చెందిన పెరుమాండ్ల కృష్ణ కుటుంబ సభ్యులను బిజెపి, బీఆర్ఎస్ నాయకులు పరామర్శించారు. శుక్రవారం కృష్ణ మృత దేహానికి బిజెపి జిల్లా అధ్యక్షులు ఎడునూతల నిశిధర్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు అల్లం రవీందర్ వేరువేరుగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు బుర్ర వెంకటేష్ గౌడ్ నాయకులు గుండా మణికుమార్, రాజు, బీఆర్ఎస్ నాయకులు తౌటం నవీన్, పెరుమాండ్ల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

### శ్రీసాయి వాణి విద్యానికేతన్ లో

# ముందస్తు బతుకమ్మ వేడుకలు



మల్హర్, సెప్టెంబర్ 19 మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రమైన తాడిచెర్ల లోని శ్రీ సా యి వాణి విద్యాని కేతన్ పాఠశాల లో శుక్రవారం పాఠశాల కరస్పాండెంట్ వీరమ నేని సంపత్ రావు ఆ ధ్వర్యంలో ముందస్తు బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహిం చారు. చిన్నారులు వివిధ రకాల పూలతో బతుకమ్మలను పేర్చి ఉపాధ్యాయునిలతో కలిసి బతుకమ్మ సంబరాలను నిర్వహించారు. తొమ్మిది రోజుల పాటు జరిగే బతుకమ్మ సంబరాలను పురస్కరించుకొని జరిగే బతుకమ్మ ఉత్సవాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, చిన్నారులు పాల్గొన్నారు.



# ప్రతి తల్లి బిడ్డ విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలి



స్టేషన్ ఘనపూర్, సెప్టెంబర్ 19,మేజర్ న్యూస్(సూర్య):జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం ఇప్పగూడెం గ్రామంలో పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ సుజాత పాల్గొని మాట్లాడారు.ప్రతి తల్లి బిడ్డ విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కిశోర దశ నుంచే పిల్లలకు లోపపోషణ లేకుండా చూడాలన్నారు.ప్రతి గర్భిణీ గ్రామాల్లో లభించే పండ్లు,నువ్వులు పాలు,మునిగాకుతో పప్పు తినాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎపీఎం,వీవోలు,సీసీ, సీఏలు,మహిళ సంఘాల సభ్యులు, గర్భిణీలు, బాలింతలు, పిల్లలు, కిశోర బాలికలు, ఆశాలు, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.



### పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### జిల్లా వైద్యాధికారులు

మల్హర్ ,సెప్టెంబర్ 19 మేజర్ న్యూస్ సూర్య : భూపాలపల్లి జిల్లా మల్హర్ రావు మండలంలోని నాచారం గ్రామం లో శుక్రవారం జిల్లా వైద్యధికారి మధుసూదన్,జిల్లా మలేరియా అధికారి ఉమాదేవి ఆదేశాల మేరకు ఎపిడామిక్ టీం పర్యటించింది.గృహ సముదాయల చుట్టూ మురికి నీరు నిలువ లేకుండా చూసుకోవాలి. ప్రతి ఒక్కరూ ఇండ్ల చుట్టూ, పరిసరాలు శుభ్రంగా ఉండాలి.అపరి శుభ్రంగా ఉంటే డెంగ్యూ, టైపాయిడ్, మలేరియా,చికెన్ గునియా, వంటి వ్యాదులు వస్తాయని ఎపడమిక్ టీం సభ్యులు గ్రామస్తులకు ఆరోగ్య జాగ్రత్తలు తెలిపారు. దోమలు కుట్టకుండా దోమ తెరలు వాడాలని సూచించారు.

# రైతులకు అండగా ప్రభుత్వం ఉంది



**నియోజకవర్గంలో ప్రతి ఎకరానికి రెండు పంటలకు సాగునీరు అందాలి**

**అధికారులు, కాంట్రాక్టర్లు సమన్వయంతో పనుల్లో వేగం పెంచాలి**

**మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

జనగామ జిల్లా సూర్యప్రతినిధి, సెప్టెంబర్ 19 ,మేజర్ న్యూస్ : రైతులకు ప్రభుత్వం అండగా ఉందనిజిల్లాలోని రైతులకు రెండవ పంటకు సాగు నీరు, యూరియా కొరత లేకుండా అందిస్తామని నీటి పారుదల, వ్యవసాయ శాఖ అధికారులతో పాటు మనందరం హామీ ఇస్తూ ప్రతిజ్ఞ చేయాలని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. శుక్రవారం జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో నీటిపారుదల పనులు, యూరియా పంపిణీ లపై జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ పింకేష్ కుమార్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్ షాలోమ్, నీటిపారుదల చీఫ్ ఇంజనీర్ సుధీర్ లతో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని సాగునీటి ప్రాజెక్టుల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని అన్నారు. చుక్క నీరు కూడా వృధా కాకుండా ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని, దేవాదుల ప్రాజెక్టు ఎత్తిపోతల పథకం నీరు ఎట్టి పరిస్థితుల్లోనూ వృధాకాకూడదని అధికారులకు సూచించారు. రిజర్వాయర్ల వారీగా సమీక్షిస్తూ ఆయా పరిధిలో చెరువులు కుంటలు నింపాలని ఇప్పటికే వర్షంతో నిండిన చెరువుల నీరు వృధా కాకుండా షటర్లు నిర్వహణ చేపట్టాలని తెలిపారు. నీటి నిర్వహణ తప్పనిసరిగా తెలియజేస్తూ నీటి పారుదల ఇంజనీరింగ్ అధికారులు సమావేశం ఏర్పాటు చేసుకోని కార్యాచరణ రూపొందించు



కోవాలని పేర్కొన్నారు. జిల్లాలో యూరియా పంపిణీ కై జిల్లా యంత్రాంగం తీసుకుంటున్న ప్రత్యేక చర్యలను కడియం శ్రీహరి అధికారులను ప్రశంసించారు. ఇలాగే 10రోజుల పాటు వ్యవసాయ శాఖ అధికారులు, రెవెన్యూ, పోలీస్ శాఖల సమన్వయంతో యూరియా పంపిణీ ప్రశాంతంగా కొనసాగించాలన్నారు. అధికారుల సహకారంతో తన నియోజకవర్గంలో రెండో పంటకు సాగునీరు అందిస్తానని యూరియా కొరత లేకుండా చూస్తానని హామీ ఇచ్చారు. ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తేవాలని అధికారులను కోరారు. రాష్ట్రంలోనే జనగామ జిల్లాకు మంచి పేరు తేవాలని అధికారులను కోరారు. సమీక్ష సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి సుహాసిని జనగామ, స్టేషన్ ఘన్పూర్ ఆర్డీవోలు గోపి రామ్ డి.ఎస్ .వెంకన్న, వ్యవసాయ శాఖ అధికారిని అంబికా సోనీ తహసిల్దార్లు ఇంజనీరింగ్, వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## నిబంధనల మేరకే భవన నిర్మాణ అనుమతుల మంజూరు

**బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్**

**ఫాదర్ కొలంబో ఆసుపత్రి ప్రాంతంలో పరిశీలనలు**

వరంగల్ టౌన్, సెప్టెంబర్ 19, మేజర్ న్యూస్ సూర్య: నిబంధనల మేరకే భవన నిర్మాణ అనుమతుల మంజూరు చేయడం జరుగుతుందని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ స్పష్టం చేశారు.బల్దియా పరిధి ఖమ్మం హైవే వైపు ఫాదర్ కొలంబో ఆసుపత్రి ప్రాంతంలో భవన నిర్మాణ అనుమతుల మంజూరు అక్యూపెన్సీ సర్టిఫికెట్ జారీ కోసం శుక్రవారం ఆయా ప్రాంతాలలో క్షేత్రస్థాయిలో నమోదు చేసిన కొలతలు, సమర్పించిన ధృవ పత్రాలు పరిశీలించిన కమిషనర్ సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమం లో ఏ సి పి ఏర్షాద్, సర్వేయర్ పాల్గొన్నారు.



# గిరిజన సంక్షేమ అధ్యయన కేంద్రాన్ని కేంద్రాన్ని సందర్శించిన ఎమ్మెల్యే నాయిని

**గ్రూప్స్ ప్రిపరేషన్ లో ఉన్న విద్యార్థులందరికీ**

**సొంత ఖర్చులతో మెటీరియల్ ఇస్తా**

**ప్రభుత్వం విద్యా వైద్యం వ్యవసాయం కోసం**

**ప్రత్యేక దృష్టి సారించింది**

**వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**

**మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు సిద్ధంగా**

**ఉంటానని భరోసా అందించిన ఎమ్మెల్యే నాయిని**

హనుమకొండ, సెప్టెంబర్ 19, మేజర్ న్యూస్ సూర్య: హనుమకొండలోని బాలసముద్రం గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న ఎంపీటీసీ (మల్టీ పర్పస్ ట్రైనింగ్ సెంటర్) ను శుక్రవారం ఎమ్మెల్యే నాయిని రాజేందర్





రెడ్డి సందర్శించారు. కేంద్రంలో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, బోధన ప్రమాణాలపై సమీక్ష జరిపారు. గ్రూప్స్ ప్రిపరేషన్ చేస్తున్న విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడి వారి అవసరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ గ్రూప్స్ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులందరికీ నేను స్వయంగా ఖర్చు భరించి అవసరమైన స్టడీ మెటీరియల్ అందజేస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తూ ప్రభుత్వం విద్య, వైద్యం, వ్యవసాయ రంగాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నట్లు తెలిపారు.కేంద్రంలో మరిన్ని ఆధునిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే నాయిని భరోసా ఇచ్చారు. అవసరమైతే ప్రభుత్వ స్థాయిలో పీటిషన్లు పెట్టి సౌకర్యాలు పొందేందుకు చర్యలు తీసుకుంటానని తెలిపారు. ఉమ్మడి జిల్లా నుంచి ప్రత్యేకంగా విద్యానభ్యసించడానికి వచ్చిన విద్యార్థులకు భరోసా ఇచ్చారు. ఇంటర్ విద్యార్థులను కలిసి మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారిని ప్రేమకల, ప్రిన్సిపాల్ శ్రీరాములు, అధ్యాపకులు,సిబ్బంది



పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత



**ఆత్మకూరు సెప్టెంబర్ 19, మేజర్ న్యూస్ (సూర్య)** ప్లాస్టిక్ నుండి పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని లయన్స్ క్లబ్ ఆత్మకూర్ శాఖ అధ్యక్షులు ఏరుకొండ రవీందర్ అన్నారు. శుక్రవారం ఎంపీపీఎస్ ఆత్మకూర్ గొల్లవాడ పాఠశాలలో ప్లాస్టిక్ ను వాడడం వల్ల కలిగే అనర్థాల గురించి విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆత్మకూర్ శాఖ ఆధ్వర్యంలో "పర్యావరణం పరిరక్షణ ౹అందరి బాధ్యత" అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రవీందర్ గౌడ్ మాట్లాడుతూ నిత్యజీవితంలో ప్లాస్టిక్ వాడడం వల్ల మనుషులు, జంతువులు రోగాల బారిన పడుతున్నారని, ప్లాస్టిక్ వల్ల నీరు కూడా కలుషితం అవుతుందని దానివల్ల రోగాలు తొందరగా వ్యాపిస్తాయని అన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి కాగితం సంచులు, జనపనారతో చేసిన సంచులు వాడాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు చేతి సంచులు పంపిణీ చేశారు. అనంతరం హనుమకొండ జిల్లా లయన్స్ క్లబ్ గవర్నర్ చంద్రశేఖర్ ఆర్య జన్మదినాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు రసాయనాలు వాడని పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెండెం రాజు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్ టింగిల్ కార్ సత్యనారాయణ ,లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి నాగ బండి శివప్రసాద్, ఉపాధ్యక్షులు పాపాని రవీందర్ , లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షులు రేవూరి దేవేందర్ రెడ్డి ,కోశాధికారి బాదం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు

## వరి కంది పంటల పరిశీలన





**నడికుడ మేజర్ న్యూస్ సూర్య** ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం వరంగల్ ప్రధాన శాస్త్రవేత్తలు డాక్టర్ వెంకన్న డాక్టర్. %వా% కృష్ణ, శాస్త్రవేతలు. డాక్టర్ భార్గవి, డాక్టర్. పద్మజ బృందం ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయం యొక్క "గ్రామ-గ్రామాన నాణ్యమైన విత్తనం" అనే కార్యక్రమం లో భాగం గా వరి కంది పంటలను నడికుడ మండలంలోని ముస్త్యాలపల్లి నడికుడ గ్రామాలలో క్షేత్రస్థాయిలో సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా రైతులకి వరి కంది పంటలో విత్తనోత్పత్తిలో చేపట్టవలసిన మెలకువలు సేంద్రియ ఎరువుల వాడకం పెంచుకుని, యూరియా వాడకాన్ని తగ్గించాల్సిందిగా రైతుల కి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి పోరిక.జైసింగ్, వ్యవసాయ విస్తరణ అధికారులు జనగం ప్రదీప్, సూత్రపు గోపీనాథ్ మరియు రైతులు పాల్గొనడం జరిగింది.

## గుడుంబా స్థావరాల పై దాడులు

### - 300 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం
### - 12 లీటర్ల గుడుంబా స్వాధీనం
### - ఇద్దరిపై కేసు నమోదు







**దంతాలపల్లి,సెప్టెంబర్ 19 మేజర్ న్యూస్ (సూర్య):** గుడుంబా స్థావరాల పై ఎక్సైజ్ పోలీసుల దాడులు చేసిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది.ఎక్సైజ్ స్పెషల్ బ్రాంచ్ ఎస్సై తిరుపతి, తొర్రూరు ఎస్సే రవళి రెడ్డి ఆధ్వర్యంలో పెద్దముప్పారం,తూర్పు తండా, ఆగాపేట,రేపోనీ గ్రామాల్లో గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించారు.దాడుల్లో 300 వందల లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేయడంతో పాటు 12 లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకొని గుడుంబా తయారు చేస్తున్న ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సైలు తిరుపతి, రవళి రెడ్డి లు తెలిపారు. గుడుంబా అక్రమ రవాణా, తయారీ దారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, గుడుంబా నిర్మూలనకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టినట్లు తెలిపారు. దాడుల్లో సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా బొడ్డెమ్మ వేడుకలు





**నెల్లికుదురు సెప్టెంబర్ 19 మేజర్ న్యూస్(సూర్య)** మండల కేంద్రంలోని రెడ్డి కాలనీలోబొడ్డెమ్మను ప్రతిష్ట చేసిప్రతిరోజుపూలతో అలంకరించిబొడ్డెమ్మ వేడుకలనునిర్వహిస్తున్నారు.అందులో భాగంగా శుక్రవారం రెడ్డి కాలనీలో మహిళలందరూ కలిసి బొడ్డెమ్మను ఘనంగా ఆటపాటలతో కోలాటాలతో ఘనంగా నిర్వహించుకున్నారు.ఈకార్యక్రమంలో వెన్నం శ్రీమతి,గొట్టిముక్కుల సాత్విక,శీలం సుమలత, మాది రెడ్డి సంధ్య, ఆలేటి లావణ్య, గొట్టిముక్కుల హారిక, ఇండ్ల లచ్చమ్మ, గొట్టిముక్కుల స్వప్న, గొట్టి ముక్కుల అరుణ, ఆలేటి నందిని, గొట్టిముక్కుల అద్విక్ రెడ్డి, సపవట్ నీలమ్మ, తదితరులు ఉన్నారు.

## బీసీ నాయకులు బిక్షపతిని అభినందించిన తీన్మార్ మల్లన్న



**జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 19):-** తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపకులు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అదేవిధంగా వర్కింగ్ ప్రెసిడెంట్ సుధాగాని హరి శంకర్ గౌడ్ , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టే జానయ్య యాదవ్ మరియు రాష్ట్ర కమిటీ సభ్యులందరిని జనగామ జిల్లాలో ఘనంగా స్వాగతం పలికి పార్టీ ఆవిర్భావం తర్వాత మొట్టమొదటిసారిగా జిల్లాకి విచ్చేసిన సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులందరికీ సన్మానించిన చెరుకూరి మౌనిక యాదవ్, మంద దిలీప్ కుమార్, చిర్ర వీరాస్వామి, వల్లాల భానుచందర్, ముక్క విష్ణు, తదనంతరం జనగామ జిల్లాలోని బీసీ నాయకులతో చర్చించడం జరిగింది ఇట్టి చర్చలో భాగంగా బీసీ నాయకులు డాక్టర్ బిక్షపతి అభినందించిన మల్లన్న . ఇట్టి కార్యక్రమంలో బిసి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొనడం జరిగింది.

## పదవ తరగతి విద్యార్థినులకు గైడ్ ల పంపిణీ



**భీమదేవరపల్లి, సెప్టెంబర్ 19(మేజర్ న్యూస్ సూర్య):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థినులకు గైడ్ లను పంపిణీ చేశారు. ఇటీవల మరణించిన ఈరళ్ల శ్రీనివాస్ జ్ఞాపకార్థం తన స్నేహితులు పదో తరగతి విద్యార్థులకు శుక్రవారం గైడ్ లను అందించారు. స్నేహితుడి పేరుతో ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని ప్రధానోపాధ్యాయురాలు పుల్ల ప్రభావతి అన్నారు. ఇందులో స్నేహితులు జాలి ప్రమోద్ రెడ్డి, భూపతి శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

# పోగొట్టుకున్న 52 మొబైల్స్ ను రికవరీ చేసి బాధితులకు అందచేసిన జనగామ పోలీసులు



**జనగామ టౌన్ సెప్టెంబర్ 19 మేజర్ న్యూస్ సూర్య** మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్నా.లేదా దొంగతనం అయినా.వెంటనే సిఈఐఆర్ పోర్టల్ లో నమోదు చేయాలి జనగామ డీసీపీ రాజమహేంద్ర నాయక్. జనగామ జిల్లా వ్యాప్తంగా 14 పోలీస్ స్టేషన్ల పరిధి లో పోగొట్టుకున్న 52 మొబైల్ ఫోన్లు జనగామ డీసీపీ రాజమహేంద్ర నాయక్ ఆధ్వర్యంలో బాధితులకు అందచేశారు పోలీసులు, ఈ సందర్భంగా జనగామ డీసీపీ రాజమహేంద్ర నాయక్ మాట్లాడుతూ మొబైల్ ఫోన్ పోయిన వెంటనే ధైర్యని కోల్పోకుండా సిఈఐఆర్ పోర్టల్ లో నమోదు చేసుకోవాలని అన్నారు, ఎవరైనా ఫోన్ పోగొట్టుకుంటే లేదా గుర్తుతెలియని వ్యక్తులు దొంగతనంగా ఎత్తుకొని పోయిన వారు వెంటనే కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన సిఈఐఆర్ (సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్) పోర్టల్ లో పూర్తి వివరాలు నమోదు చేసి పోగొట్టుకున్న ఫోన్ ను నేరుగా బ్లాక్ "చేయవచ్చని ఒక వేల పోగొట్టుకున్న వ్యక్తులకు కంప్యుటర్ పరిజ్ఞానం లేనియెడల ప్రతి పోలీస్ స్టేషన్ లో ఒక పోలిసు అధికారిని ఈ సిఈఐఆర్ పోర్టల్ కు భాద్యతాధికారిగా నియమించడం జరిగినదని, అతనిని పోలీసు స్టేషన్ కు వెల్లి సంప్రదించిన అతను సిఈఐఆర్ పోర్టల్ లో నిక్షిప్తంచేస్తాడని తద్వారా కోల్పోయిన ఫోన్ను తిరిగి పొందే అవకాశం ఎక్కువగా ఉంటుందని తేలిపారు, ఈ పోర్టల్ ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మరియు ఎవరన్నా సెకండ్ హ్యాండ్ ఫోన్స్ అమ్మితే కొనవద్దని సూచించారు, పోగొట్టుకున్నటువంటి మొబైల్స్ యొక్క రికవరీలో కృషి చేసినటువంటి ప్రతి పోలీస్ స్టేషన్ సిబ్బందిని డిసిపి ఈ సందర్భంగా అభినందించినారు.అలాగే దసరా సెలవులు దృష్ట్యా ప్రజలు బయటికి వెళ్లినప్పుడు తమ యొక్క సమాచారాన్ని పోలీసు వారికి తెలియచేయాలని కోరారు, పిల్లలు ఇంట్లోనే ఉండి మొబైల్ ఫోన్ నందు గేమ్స్ ఆడే సమ యంలో సైబర్ క్రైమ్ జరగకుండా తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అత్యవసర సమయంలో పోలీసు వారిని సంప్రదించడానికి డయల్ 100 ను ఉపయోగించుకోవాలని కొత్త వ్యక్తులు మరియు ఎవరైనా వ్యక్తులు అనుమానా స్పదంగా కనిపించినా వెంటనే సమాచారం పోలీసువారికి ఇవ్వాలని, అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడే వారి వివరాలు పోలీస్ వారికి అందజేయాలని కోరారు సమాచారం అంద జేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయాని తెలిపారు.



# మృతుల కుటుంబాలను పరామర్శించిన చల్లా ధర్మారెడ్డి



**నడికూడ సెప్టెంబర్ 19 మేజర్ న్యూస్ సూర్య** నడికూడ మండలం చర్లపల్లి గ్రామానికి చెందిన కొనారి రఘువీరా రెడ్డి అనారోగ్యంతో మృతిచెందగా పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియచేసారు.ఈ సందర్భంగా వారి మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా గ్రామంలో కొద్దిరోజులక్రితం మరణించిన పోగు సారయ్య(భగవంతుడు) కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే పరామర్శించారు. మృతుల కుటుంబాలకు అండగా ఉంటామని కుటుంబసభ్యులకు భరోసానిచ్చారు.మాజీ ఎమ్మెల్యే వెంట పరామర్శించిన మండల బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు,యూత్ నాయకులు తదితరులు ఉన్నారు.

# బ్యాంక్‌లను తనిఖీ చేసిన పోలీస్ అధికారులు



**పాలకుర్తి సెప్టెంబర్ 19 మేజర్ న్యూస్ (సూర్య)** వరంగల్ సిపి ఆదేశాల మేరకు డీసీపీ వెస్ట్ జోన్ రాజమహేంద్ర నాయక్ సూచనల మేరకు పాలకుర్తి మండలం లో ఉన్నటువంటి నాలుగు బ్యాంకులు యస్.బి.ఐ పంజాబ్ నేషనల్ బ్యాంక్, తెలంగాణ గ్రామీణ బ్యాంకు, డిసిసిబి బ్యాంక్ లను పాలకుర్తి సీఐ జానకి రామ్ రెడ్డి, ఎస్సై దూలం పవన్ కుమార్ లు తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వారు అధికారులకు పలు సూచనలు ఇచ్చారు.బ్యాంకు సెక్యూరిటీ లో భాగంగా సిసి కెమెరాలు ,అలారం సిస్టం మరియు సెక్యూరిటీ గార్డు లను ఏర్పాటు చేసుకోవాల్సిందిగా వారు కోరారు.అనంతరం బ్యాంకు మేనేజర్ లకు నోటీసులు జారీ చేసి బ్యాంకుల భద్రత ప్రమాణాలు పాటించవలసిందిగా వారికి తగిన సూచనలు చేసినారు.ఈ కార్యక్రమంలో పాలకుర్తి పోలీస్ సిబ్బంది,బ్లూ కో కోల్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

# లక్ష్యం ఎంచుకొని విద్యార్థులు పట్టుదలతో చదవాలి

## - లయన్స్ క్లబ్ జనగామ డైమండ్స్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ




**దేవరుప్పుల సెప్టెంబర్ 19 మేజర్ న్యూస్ (సూర్య):** దేవరుప్పుల మండలంలోని మొండిచింత తండ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో లయన్స్ క్లబ్ ఆఫ్ 320 జిల్లా గవర్నర్ డాక్టర్ చంద్రశేఖర్ ఆర్య రాజేశ్వరి దంపతుల జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆఫ్ జనగామ డైమండ్స్ అధ్యక్షులు లయన్ గొడిశాల శివరామకృష్ణ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్ బుక్స్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి ఒక లక్ష్యం ఎంచుకుని ఆ లక్ష్య సాధన కోసం పట్టుదలతో, క్రమశిక్షణ అలవర్చుకొని చదివి తల్లిదండ్రులకు, పాఠశాలకు, మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ కళావతి జైని శంకర్ రజినీకాంత్ ఉపాధ్యాయులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెద్ది వీరారెడ్డి ఉపాధ్యా యురాలు శైలజ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


# చికిత్స పొందుతూ మహిళ మృతి


## - ఎస్సై పిల్లల రాజు



**దంతాలపల్లి,సెప్టెంబర్ 19 మేజర్ న్యూస్ (సూర్య):** క్షణికావేశంలో పురుగుల మందు తాగి చికిత్స పొందుతూ ఒకరు మృతి చెందినట్లు ఎస్సై పిల్లల రాజు తెలిపారు.వారు తెలిపిన వివరాల ప్రకారం రేపోనీ గ్రామానికి చెందిన వీరబోయిన స్వప్న (29) భర్త గంగమల్లు ఈమెకు గత 10 సం,,ల క్రితం వివాహం జరిగింది, వీరికి ఇద్దరు అబ్బాయిలు,ఒక అమ్మాయి ఉన్నదని,గురువారం భార్య భర్తల మధ్య చిన్న పాటి గొడవ జరుగగా తన భర్త చేను దగ్గరకు వెళ్లగా క్షణికావేశంలో ఆమె పురుగుల మందు తాగి అపస్మారక స్థితిలో ఉండగా పిల్లలు చూసి చుట్టూ పక్కల వారికి తెలుపగా వారు అంబులెన్స్ ద్వారా తొర్రూరు లోని ప్రైవేట్ ఆసుపత్రి కి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందిందని,బంధువుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి స్థల పరిశీలన చేసిన ఉన్నతాధికారులు





**గార్ల సెప్టెంబర్ 19 మేజర్ న్యూస్ ( సూర్య ):** మహబూబాబాద్ జిల్లా గార్ల మండలం లోని పాకాల ఏటి పై హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణంకు సర్వే లో భాగంగా జిల్లా ఆర్ అండ్ బి శాఖ అధికారులు స్థానిక పాకాల ఏటి చెక్ డ్యామ్ ను సందర్శించి స్థల పరిశీలన చేసినట్లు అలాగే 20 కోట్ల రూపాయల అంచనా తో బ్రిడ్జి నిర్మాణానికి ప్రభుత్వానికి నివేదిక పంపినట్లు ఈ ఈ భీమ్లా తెలిపారు. ఈ సందర్శన లో డి ఈ కృష్ణ మోహన్ ఉన్నారు.

# గుర్తు తెలియని వ్యక్తి మృతి



**ఆత్మకూరు సెప్టెంబర్ 19, మేజర్ న్యూస్ (సూర్య):** ఆత్మకూరు మండలం లింగమడుగుపల్లి గ్రామపంచాయతీ పరిధిలో విషాద ఘటన చోటుచేసుకుంది. చల్లా రవి ఇంటి ముందు గల వేముల వీరాస్వామి బావిలో గుర్తు తెలియని ఓ మగ వ్యక్తి మృతదేహం కనిపించడంతో స్థానికులు ఆత్మకూరు పోలీసులకు సమాచారం అందించారు.సూచన అందుకున్న వెంటనే ఆత్మకూరు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని వెలికితీసి,గ పోస్ట్‌మార్టం నిమిత్తం వరంగల్ ఎం.జి.ఎం ఆసుపత్రికి తరలించారు. మృతుడు వయసు సుమారు 45–50 ఏళ్ల మధ్య ఉండి, తెలుపు రంగు గీతల ఫుల్‌షర్టు, నీలం రంగు 7వ నెంబర్ చెప్పులు ధరించి ఉండగా, కుడి చేయి ఉంగరపు వేళ్లలో రింగ్ ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ముఖభాగం పురుగులు తినివేయడంతో గుర్తుపట్టలేని పరిస్థితిలో ఉన్నాడు.ఈ మరణంపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు వెల్లడించారు. మృతుడి వివరాలు ఎవరైనా తెలిసిన వారు వెంటనే ఆత్మకూరు పోలీస్ స్టేషన్ సీఐ (8712685225), ఎస్సై(8712685252), లేదా స్టేషన్ నంబర్ (8712685019)కు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

# రైతుల సహకారంతోనే సొసైటీ అభివృద్ధి

## - రైతులకు రూ.3 కోట్ల 70 లక్షల బోనస్ పంపిణీ
## - ముల్కనూర్ సొసైటీ 69వ వార్షిక మహాసభలో అధ్యక్షులు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి



**భీమదేవరపల్లి, సెప్టెంబర్ 19(మేజర్ న్యూస్ సూర్య):** రైతులకు రూ.3 కోట్ల 70 లక్షల బోనస్ ను పంపిణీ చేయనున్నట్లు ముల్కనూర్ సొసైటీ అధ్యక్షులు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి తెలిపారు. మండలంలోని ముల్కనూర్ సొసైటీ సంఘ పారాబాయిల్డ్ రైస్ మిల్ ఆవరణలో ముల్కనూర్ సొసైటీ 69వ వార్షిక మహాసభ శుక్రవారం నిర్వహించారు. ముందుగా సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు అలిగిరెడ్డి కాశీ విశ్వనాథ రెడ్డికి నివాళు లర్పించారు. మహాసభలో వార్షిక నివేదిక చదివిన అనంతరం పలు తీర్మానాలను ప్రవేశపెట్టి ఆమోదించారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షులు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ.. రైతులు పండించిన వివిధ పంటలకు కనీస మద్దతు ధర కల్పించడం ద్వారా రూ.3 కోట్ల ప్రయోజనం చేకూరినట్లు తెలిపారు. ముల్కనూర్ సొసైటీ సభ్యులకు 2024- 2025 వార్షిక సంవత్సరంలో రూ. 242 కోట్ల అప్పులు ఇచ్చినట్లు తెలిపారు. పంట మాఫీ కింద 163 మంది సభ్యులకు రూ.1 కోటి 20 లక్షలు మాఫీ చేసినట్లు పేర్కొన్నారు. విద్యార్థులకు ఉపకార వేతనం కింద 125 మంది విద్యార్థులకు రూ.20 లక్షలు అందించామని, వృద్ధాప్య పింఛన్ 700 మంది సభ్యులకు రూ.71 లక్షల పింఛన్ ఇప్పటి వరకు అందజేసినట్లు వివరించారు. సంఘ సభ్యుల దహన సంస్కారాల నిమిత్తం 208 మంది సంఘ సభ్యులు చనిపోగా రూ.33 లక్షల అందజేశామన్నారు. 151 మంది సభ్యులకు రూ.10 లక్షలతో నేత్ర వైద్యం అందించామన్నారు. ఇప్పటివరకు సంఘ సభ్యులకు 40 వేల బస్తాల యూరియాను సరఫరా చేసినట్లు పేర్కొన్నారు. సంఘ సభ్యులకు యూరియా కొరత లేకుండా ముందస్తు చర్యలు చేపట్టినట్లు చెప్పారు. మండలంలోని రత్నగిరి, ఎల్కతుర్తి మండలంలోని జగన్నాథ్ పూర్ గ్రామాల్లో నూతన గోదాములను నిర్మించనున్నట్లు తెలిపారు. మహాసభలో సొసైటీ రూ.407 కోట్ల వ్యాపారం చేయగా రూ.7 కోట్ల 18 లక్షల నికర లాభంలో ఉన్నట్లు తెలిపారు. సభ్యుల సహకారంతోనే సంఘం అభివృద్ధి పథంలో నడుస్తుందని అలిగి రెడ్డి ప్రవీణ్ రెడ్డి అన్నారు. రానున్న రోజుల్లో సొసైటీ బలోపేతానికి మరింతగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ జనరల్ మేనేజర్ ఎం. రామ్ రెడ్డి, మండల స్పెషల్ ఆఫీసర్ అనసూయ, సంఘ సభ్యులు,ఉద్యోగులు పాల్గొన్నారు.



# గోలి నర్సమ్మ పార్థివదేహానికి నివాళులు



**దేవరుప్పుల సెప్టెంబర్ 19 మేజర్ న్యూస్ (సూర్య):**దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోలి కృష్ణారెడ్డి మాతృమూర్తి గోలి నర్సమ్మ మరణించగా శుక్రవారం వారి పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కాసారపు ధర్మారెడ్డి గ్రామ పార్టీ అధ్యక్షులు ఉప్పుల ఉప్పులయ్య నాయకులు తోటకూరి పాండుకృష్ణ రెడ్డిరాజుల రమేష్ ఆకుల సోమనర్సయ్య ఈదునూరి రాజు నడిదే చల్మారెడ్డి పల్లపు రవి బబ్బూరి బాలరాజు రెడ్డిరాజుల ఎల్లప్ప బుర్ర ప్రభాకర్ జక్కుల గంగరాజు ఈదునూరి సోమిరెడ్డి రసాల ఐలయ్య రేగటి సోమన్న గ్రామ యూత్ అధ్యక్షుడు ఆకుల సంతోష్ నీలారపు మహేష్ నాతి పూర్ణచందర్ గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# టీయూఎఫ్ మండల అధ్యక్షుడిగా అలువాల శ్రీను




**మరిపెడ,సెప్టెంబర్ 19,మేజర్ న్యూస్(సూర్య):** తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ (టీయూఎఫ్) మరిపెడ మండల అధ్యక్షుడిగా అలువాల శ్రీనివాస్ నియామకం అయ్యారు. శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తనను నియమించిన రాష్ట్ర కార్యవర్గ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఉద్యమకారులకు మేనిఫెస్టో లో ప్రకటించిన హామీలు నెరవేర్చాలని కోరారు. ఈ క్రమంలోనే రాష్ట్రంలోని అన్ని మండలాలలను కలుపుతూ బస్ యాత్రను ప్రారంభించడం జరిగిందని, అందులో భాగంగా ఈ నెల 21న మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని అమర వీరుల స్థూపం వద్దకు చేరుకుంటుందన్నారు. ఉద్యమ సమయంలో రాష్ట్ర సాధన కోసం పని చేసిన ప్రతి ఒక్కరూ పార్టీ లతో సంబంధం లేకుండా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# యూరియా అమ్మకాలకు రిజిస్టర్లు నమోదు చేయాలి

## - అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో
## - మరిపెడలో అదనపు కలెక్టర్ సుడిగాలి పర్యటన
## - పీఏసీఎస్ సొసైటీ, మోడల్ స్కూల్, మున్సిపాలిటీ కార్యాలయం పరిశీలన

**మరిపెడ,సెప్టెంబర్ 19,మేజర్ న్యూస్(సూర్య):** మహబూబాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో శుక్రవారం మరిపెడ మండలంలో సుడిగాలి పర్యటన చేశారు. తొలుత మరిపెడ రోడ్డులోని లోని పీఏసీఎస్ సొసైటీ గోదాంను పరిశీలించారు. యూరియా స్టాక్,సరఫరా తాలుకు రిజిస్టర్ తనిఖీ చేశారు. యూరియ పంపిణీ గురించి అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం మున్సిపాలిటీ కార్యాలయాన్ని సందర్శించి స్టాక్ రిజిస్టర్లు పరిశీలించారు.వీఆర్వోలు తిరిగి వెళ్లాకా మునిసిపల్ సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం మోడల్ స్కూల్ సందర్శించి విద్యార్థుల తరగతి గదులు, పరిసరాలు పరిశీలించారు. విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షించి విద్య ప్రమాణాల గురించి ఆరా తీశారు.ఈ సందర్భంగా మోడల్ స్కూల్ నందు టాయిలెట్స్,గ్రౌండ్, సోలార్ సిస్టం ఏర్పాటు చేయాల్సిందిగా విద్యార్థులు అదనపు కలెక్టర్ ను కోరగా సానుకూలంగా స్పందించి ఏర్పాటు చేస్తామన్నారు. ఆయన వెంట పీఏసీఎస్ చైర్మెన్ చాపల యాదగిరి రెడ్డి, ఏడీఏ విజయ్ చంద్ర,ఏవో వీరాసింగ్,తహసీల్దార్ కృష్ణ వేణి,ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ విజయానంద్,ఎస్ఐ సతీష్, ఆర్ఐ శరత్ చంద్ర,వార్డు ఆఫీసర్ ఏకలవ్య ఉన్నారు





# ప్రత్యేక వైద్య శిబిరం



**గూడూరు సెప్టెంబర్ 19 మేజర్ న్యూస్ (సూర్య):** శుక్రవారం రోజున మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తీగలవేణి లో వైద్యాధికారి డాక్టర్ రాంబాబు ఆధ్వర్యంలో స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు ఈ వైద్య శిబిరంలో స్త్రీ ల వైద్య నిపుణులు డాక్టర్ నవత గైనకలజిస్ట్ తో స్త్రీలకు వచ్చే వ్యాధుల కు ,వాళ్లు ఎదుర్కొనే వ్యక్తిగత సమస్యలపై అవగాహన కల్పించారు, గర్భిణీ స్త్రీలకు పరీక్షించి వారికి తగు సూచనలు ఇస్తూ , వైద్య పరీక్షలు నిర్వహించి మందులు ఇచ్చారు ఈ వైద్య శిబిరంలో వైద్యపరీక్షలు చేసి రక్త నమూనాలు సేకరించారు . అనంతరం డాక్టర్ సారంగం పి ఓ ఎం సి హెచ్ నవత డాక్టర్ రాంబాబు లు మాట్లాడుతూ ప్రతి ఒక్క స్త్రీలు వ్యకిగత పరిశుభ్రత తో ఆరోగ్యంగా ఉండవచ్చు ,,ఇంట్లో స్త్రీలు ఆరోగ్యంగా ఉంటే ఆ ఇల్లు కూడా ఆరోగ్యంగా ఉంటుందని సూచనలు ఇచ్చారు ఈ వైద్య శిబిరం లో హెచ్ ఈ ఓ లోక్య నాయక్, శానుబేగం, రమేష్ సూపర్వైజార్స్, అమల ఫార్మాసిస్ట్,స్నేహలత స్టాఫ్ నర్స్, హెల్త్ అసిస్టెంట్స్ వెంకటేశ్వర్లు, దాసు, మరియు వైద్యసిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ప్రతి రైతుకు యూరియా పంపిణీ చేస్తాం





## - జిల్లా వ్యవసాయాధికారి విజయ నిర్మల

**బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,సెప్టెంబర్ 19.** జిల్లాలో పంట పండించే ప్రతి రైతుకు ఇబ్బంది పడకుండా యూరియా పంపిణీ చేస్తామని జిల్లా వ్యవసాయ అధికారి విజయ నిర్మల అన్నారు.బయ్యారం మండలంలో శుక్రవారం కొత్తపేటలో యూరియా పంపిణీ కేంద్రాన్ని డిఎస్పీ తిరుపతి రావుతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా డీఏవో మాట్లాడుతు మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా యూరియా కోసం రైతుల ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.పట్టా పుస్తకాలు లేని రైతులకు కూడా వారి వద్ద ఉన్న కాగితాల ఆధారంగా యూరియా ఇస్తున్నామని తెలిపారు. రైతులు ఆందోళన చెందవద్దని కోరారు.మండలంలో యూరియా పంపిణీని గురించి ఇన్‌చార్జి ఏవో రాజును వివరాలు అడిగి తెలుసుకున్నారు.యూరియా పంపిణీలో పోలీసులు అందిస్తున్న సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో సీఐ రవికుమార్,ఎస్సై లు,ఏఈవో ఫయాజ్,నాగరాజు, తేజస్విని,ఆర్ఐ సందీప్, పంచాయతీ సెక్రటరీ అలీ, సొసైటీ సిబ్బంది సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# సర్వే చేయించుకున్నరు.. పైసలిస్తలేరు..!

## -పిఆర్టియు మండల అధ్యక్షులు మోహన్ నాయక్

బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,సెప్టెంబర్ 19. ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే సిబ్బందికి సర్వే పూర్తి అయి ఏడాది కావొస్తున్న పారితోషికం ఇవ్వడం లేదని పిఆర్టియు మండల అధ్యక్షులు మోహన్ నాయక్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.ప్రతి 150 కుటుంబాలను ఒక బ్లాక్ గా చేసి ఒక్కో బ్లాక్ కు ఒక ఎన్యుమరేటర్,ప్రతి 10 మంది ఎన్యుమరేటర్లకు ఒక సూపర్వైజర్ ను ప్రభుత్వం నియమించిందని,సర్వేకు ముందు ప్రభుత్వం సర్వే పూర్తయిన వారం రోజులు డబ్బులు చెల్లిస్తామని నమ్మబలికి నెలలు కావొస్తున్న సర్వే డబ్బులు చెల్లించకపోవడం బాధాకరమని అన్నారు.నెలల కొద్దీకార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్న సర్వే చేయించిన రాష్ట్ర ప్రభుత్వం,తీరా పనిపూర్తయ్యాక సర్వే సిబ్బందికి మొండిచేయి చూపిందని.కుల గణన ప్రారంభానికి ముందే పారితోషికం నిధులు విడుదల చేసి ఆశలు రేకెత్తించినా..ఆ తర్వాత ఇవ్వకుండా చోద్యం చూస్తున్నదని, అధికారులు సర్వే సిబ్బందికి ఇవ్వవలసిన రెమ్యూనరేషన్ డబ్బులు ఖాతాల్లో జమచేసేందుకు ఏర్పాట్లు చేస్తుండగానే వెనక్కి తీసుకొని ఇతర అవసరాలకు వినియోగించుకున్నట్టు తెలిసి సర్వే సిబ్బంది ఆగ్రహిస్తున్నారు. కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ విసిగిపోతున్నారు. పారితోషికం ఎప్పుడొస్తుందా అని సర్వే చేసిన టీచర్స్ ఎదురుచూపులు చూస్తున్నారని ప్రభుత్వం వెంటనే సర్వే సిబ్బందికి ఇవ్వాల్సిన రెమ్యూనరేషన్ డబ్బులు ఖాతాల్లో జమ చెయ్యాలని ప్రభ్యుత్వాన్ని మోహన్ నాయక్ డిమాండ్ చేశారు.



# బిజెపి మంచి నాయకుడిని కోల్పోయింది

## - మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు

**దంతాలపల్లి,సెప్టెంబర్ 19 మేజర్ న్యూస్ (సూర్య):** దంతాలపల్లి మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్ లో శుక్రవారం భారతీయ జనతా పార్టీ యువమోర్చా జిల్లా ఉపాధ్యక్షులు కీ.శే .అల్లం సాయికుమార్ సంతాప సభను నిర్వహించారు.ముఖ్యఅతిథిగా బిజెపి జాతీయ కౌన్సిల్ సభ్యులు మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు పాల్గొని మాట్లాడుతూ బిజెపి పార్టీ మంచి నాయకుడిని కోల్పోయిందని, ప్రజలకు సేవా చేయాలన్న దృక్పథంతో ఉన్న వ్యక్తి సాయికుమార్ అని కొనియాడారు. అల్లం సాయికుమార్ నమ్ముకున్న సిద్ధాంతం కోసం ఎన్నో సంవత్సరాలుగా పార్టీ కోసం అహర్నిశలు పనిచేసిన వ్యక్తి,మన మధ్యలో లేకపోవడం చాలా బాధాకరం అన్నారు.కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.సంతాప సభలో బిజెపి మానుకోట జిల్లా అధ్యక్షులు వల్లబు వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శులు చీకటి మహేష్ గౌడ్, గడ్డం అశోక్ కుమార్, మదన్ నాయక్, డోర్నకల్ నియోజకవర్గం అసెంబ్లీ కన్వీనర్ తాడ పూర్ణచందర్ రెడ్డి, దంతాలపల్లి మాజీ సర్పంచ్ కిషన్ నాయక్, మాజీ వార్డు సభ్యులు తూర్పాటి వెంకన్న, కిన్నెర పాండు,అల్లం అర్జున్ రాజు, గాదె రాంబాబు ,శంకర్ నాయక్, భరత్ గౌడ్, కారుపోతుల ఉప్పలయ్య, అశోక్ ,సాయికుమార్ తల్లిదండ్రులు అల్లం రామనరసయ్య,ముత్యాలమ్మ దంపతులు, గ్రామస్తులు,బిజెపి నాయకులు పార్టీలకతీతంగా పాల్గొని సంతాప సభను విజయవంతం చేశారు.



# పోషణభియన్ పై తల్లిదండ్రులకు అవగాహన





**కొడకండ్ల,సెప్టెంబర్19 మేజర్ న్యూస్ (సూర్య):** రామవరం అంగన్వాడీ సెంటర్ ఆద్వర్యంలో జరుగుతున్న పోషణ మాసం కార్యక్రమం కొడకండ్ల,మండలంలోనీ రామవరం గ్రామంలో ఉన్నఅంగన్వాడీ సెంటర్ లో భాగంగా గ్రామంలో 4వ అంగన్వాడీ సెంటర్ లోపోషనబియాన్ కార్యక్రమం పై తల్లిదండ్రులకు అవగాహనా కల్పించారు, ఈ సందర్బంగా ఆకు కూరలు, పిండి వంటలు తీంటామనీ,ప్రతిజ్ఞ చేసారు, అదే అంగన్వాడీ సెంటర్ లో తల్లిదండ్రులే దోషను ఆకు కూరలు ఏవిధంగా చేయాలని ఆసెంట్లో చేసారు.కార్యక్రమం లో అంగన్వాడీ కార్యకర్త బాల్నె రేణుక , విధ్యార్థుల తల్లీ తండ్రులు, గర్భిణీ స్త్రీలు,కిషోర బాలికలు పాల్గొన్నారు.

# రక్తదానం చేసిన బీజేపీ శ్రేణులు



**బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,సెప్టెంబర్ 19.** ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా దేశవ్యాప్తంగా బిజెపి చేపట్టిన సేవ పక్షం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం బయ్యారం మండల బీజేపీ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి ఊకే రామ్మూర్తి ఆధ్వర్యంలో పాల్గొన్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమం ఇల్లెందు పట్టణంలో పెన్షనర్స్ భవనంలో జరిగిన రక్తదాన శిబిరంను బిజెపి జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి మొదటి విడత కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో బయ్యారం మండలం నుంచి సందీప్, లోకేష్, యశ్వంత్, గౌతమ్, రామ్మూర్తి రక్తదానం చేశారు.ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఈ పక్షం రోజుల్లో జరిగే సేవా కార్యక్రమాల్లో భాగంగా స్వచ్ఛభారత్ రక్తదానం శిబిరాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని బీజేపీ కార్యకర్తలు ముందుకోచ్చి రక్తదాన శిబిరంలో పాల్గొనాలని అన్నారు.ఈ కార్యక్రమం నోవా కేర్ బ్లడ్ సెంటర్ ఖమ్మం వారిచే డా.రాజ్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో జరుగుతుందని అన్నారు.

# పదోన్నతి పొందిన ఉపాధ్యాయునికి ఘన సత్కారం

## - ప్రధానోపాధ్యాయులు బొమ్మరాతి సాయిలు



నెల్లికుదురుసెప్టెంబర్ 19 మేజర్ న్యూస్(సూర్య) గత 14 నెలలుగాఉపాధ్యాయునిగా విశిష్ట సేవలు అందించిన పెరుమాండ్ల యాదగిరిపదోన్నతి పొందడంఅభినందనీయంఅనిఎంపియుపిఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బొమ్మరాతి సాయిలు అన్నారు. శుక్రవారం మండలంలోని శ్రీరామగిరి ఎంపీ యుపిఎస్ పాఠశాలలో ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్నపెరమాండ్ల యాదగిరిఇటీవల ఎస్ఏ బయో సైన్స్ గాపదోన్నతి నెల్లికుదురు ఉన్నత పాఠశాలలో పొందడంతో ఎంపియుపిఎస్ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు యాదగిరికి శాలువా కప్పి, పుష్పగుచ్ఛమిచ్చి మొమెంటోలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు సాయిలు మాట్లాడుతూగత 14 నెలలుగా పాఠశాల విద్యార్థులకు విశిష్ట సేవలు అందించి విద్యార్థుల మన్ననలు పొందారనిఅన్నారు. ఈ పాఠశాల నుండిపదోన్నతి పై వేరే పాఠశాలకు వెళ్లడం బాధాకరంగా ఉందని, అది విద్యార్థులకు తీరని లోటు అనిఅన్నారు. పదోన్నతి పై వెళ్లిన పాఠశాల వద్దకూడా విశిష్ట సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులుఆలూరివిలియమ్స్, పి భాగ్యమ్మ,బి కవిత,గొట్టుముక్కుల శ్రీనివాసరెడ్డి, కొత్త నరసింహారెడ్డి,ఎం సుధాకర్,జక్కుల మాధురి, విద్యార్థులు పాల్గొన్నారు.



# పాఠశాలకు క్రీడా దుస్తుల వితరణ



జనగామ టౌన్ సెప్టెంబర్ 19 మేజర్ న్యూస్ సూర్య ప్రాథమిక పాఠశాల, హన్మంతాపూర్ లో ఈరోజు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దూడల రమేష్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా దాత లయన్స్ క్లబ్ మాజీ జోన్ చైర్మన్ పజ్జూరి జయహరి పాఠశాలలో చదువుతున్న 48 మంది విద్యార్థులకు లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ డాక్టర్ చంద్రశేఖర్ ఆర్య పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ ఆటలాడే సమయంలో సౌకర్యవంతంగా ఉండాలని ఉద్దేశంతో వీటిని అందజేశారని ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి స్వచ్ఛంద సంస్థలు భాగస్వామ్యం కావడం అభినందనీయం అని, పది మందికి సహకరించే తపన మనిషిలో ఉంటేనే జన్మత సార్థత చేకూరుతుందని, తృప్తినిస్తుందని దాతలు విద్యార్థులకు అందిస్తే అది విద్యా వికాసానికి తోడ్పడుతుందని క్రియేటివ్ని పెంచుతుందన్నారు. ప్రతి సంవత్సరం తన సొంత ఊరి పాఠశాలకు సహాయ సహకారాలు అందించడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జనగామ అధ్యక్షులు బండ దయాకర్ కార్యదర్శి సిహెచ్ బాబు ట్రెజరర్ కాసం సుకుమార్ గ్రామ పెద్దలు పగడాల నర్సయ్య,కాల్వ అశోక్, ఈదునూరి సత్తయ్య, వల్లాల లక్ష్మయ్య, ఇరిగి యాదగిరి,పందుగ అంజయ్య, ప్రజ్ఞాపురం శ్రీధర్, ఉపాధ్యాయులు విద్యావతి, గుర్రాల కరుణాకర్, అంగన్వాడి టీచర్లు మమత, సంధ్య ఆయాలు అనిత, స్వప్న, ఐలమ్మ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.




# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్





లింగాలఘనపురం సెప్టెంబర్ 19 మేజర్ న్యూస్ సూర్య : లింగాలఘనపురం మండలం గుమ్మడివెల్లి గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మజోజు విశ్వనాథం మృతి పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేసి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన జనగామ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కొల్లూరి నరసింహులు, శివ కుమార్ ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు లోకుంట్ల ప్రవీణ్, ఏఎంసి డైరెక్టర్ నిలం మోహన్, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చిటకోరు సంపత్, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పడిదే రాజశేఖర్, మాజీ జడ్పీటీసీ గోసంగి కిష్టయ్య, నెలపొగుల మాజీ ఎంపీటీసీ గుగ్గిళ్ల నర్సయ్య, గుమ్మడీవెల్లి గ్రమశాఖ అధ్యక్షులు ఐలయ్య, గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చెట్లను పెంచుతూ పర్యావరణాన్ని కాపాడాలి

## - యానాల వెంకటరెడ్డి



**మరిపెడ,సెప్టెంబర్ 19,మేజర్ న్యూస్(సూర్య):** చెట్లను పెంచుతూ పర్యావరణాన్ని కాపాడాలని స్టేట్ కోఆర్డినేటర్ యానాల వెంకటరెడ్డి అన్నారు. శుక్రవారం మరిపెడ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు అనంతరావు అధ్యక్షతన జరిగిన కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా ఆయన విద్యార్థుల చేత మొక్కలు నాటించి బ్రతికిన చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకం తగ్గించాలని వీలైనంతవరకు చేతి సంచులు వినియోగించాలని తడి చెత్తను వర్మికంపోస్టుగా మార్చుకొని వినియోగించుకోవాలన్నారు. ఈ మొక్కలను పరిరక్షించే బాధ్యత ఉపాధ్యాయులు విద్యార్థులు తీసుకోవాలన్నారు. గ్రామాలలో ఇంకుడు గుంటలను ప్రోత్సహిస్తూ ప్రతి ఇంట్లో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సిజిఆర్ జిల్లా కోఆర్డినేటర్ శంకరయ్య,ఫీల్డ్ కోఆర్డినేటర్లు కోటయ్య, యాకయ్య సీనియర్ ఉపాధ్యాయులు స్టాఫ్ సెక్రటరీ బాయగాని రామ్మోహన్,ఫిజికల్ డైరెక్టర్ రాజకుమారి,ఉపాధ్యాయ బృందం జనార్ధన చారి, దేవుళ్ల,స్వప్న,ప్రకాష్,శౌరి, రమేష్ రెడ్డి,లెనిన్,ప్రసాద్ రావు సారయ్య,జహెదా, సురేష్,బాబురావు,అనిత, మంజుశ్రీ,శంకర్,సుజాత పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# కోతులను తరలిస్తే కఠిన చర్యలు

## - మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి



**గూడూరు సెప్టెంబర్ 19 మేజర్ న్యూస్ (సూర్య):** ఇతర గ్రామాల నుండి కోతులను గూడూరుకు తరలిస్తే కఠిన చర్యలు ఉంటాయని కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బీరంసింపాల్ రెడ్డి అన్నారు, శుక్రవారం రోజున మండలంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ గూడూరు గ్రామపంచాయతీ పరిధిలోని గత సంవత్సర కాలం నుండి సుమారు 1400 కోతులను తన సొంత ఖర్చులతో పట్టించి గూడూరు గ్రామ ప్రజలను కోతుల బాధ నుండి చేస్తున్న జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వాంకుడోత్ కొమ్మలు నాయక్ కు గూడూరు గ్రామ ప్రజల రుణపడి ఉంటామని ఇది చూసి ఓర్వలేని కొందరు కావాలని ఇతర గ్రామాల నుండి కోతులను తరలించడం వలన గూడూరు గ్రామ ప్రజలు ఎంతో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని కావాలని ఇతర గ్రామాలను కోతుల తరలించిన సీసీ ఫుటేజ్ లతో సహా ఆధారాలు మా వద్ద ఉన్నాయని వారికి తగిన బుద్ధి తప్పక చెప్తామని బీరం శ్రీపాల్ రెడ్డి అన్నారు అనంతరం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వాంకుడోత్ నాయక్ మాట్లాడుతూ గూడూరు గ్రామపంచాయతీ పరిధిలో కోతులు ప్రజలను పెడుతున్న ఇబ్బందులను చూసి వారి కష్టాన్ని దూరం చేయాలని సదుద్దేశంతో సంవత్సర కాలం నుండి కోతులను పట్టే వారికి ఆశ్రయాన్ని కల్పించి గూడూరు ప్రజలను కోతుల బెడద నుండి ప్రశాంతంగా నిర్భయంగా తిరిగేట్టు చేశానని కానీ కొందరు గత కొంతకాలంగా కావాలని ఇతర గ్రామాల నుండి సుమారు 300 కోతులను తరలించారని అయినా నాకు శక్తి ఉన్నంతవరకు గూడూరు గ్రామ ప్రజలు ప్రశాంతంగా ఉండడమే లక్ష్యంగా పనిచేస్తానని కావాలని గ్రామానికి కోతులను తరలించే వారికి గూడూరు గ్రామంలోని ప్రజలే బుద్ధి చెప్తారని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ వైస్ ప్రెసిడెంట్ చంటి స్వామి, ఎండి రసూల్,హెచ్ మనోజ్, తంగళ్ళపల్లి సునీల్, ఎడ్ల అశోక్ రెడ్డి, ఓర్స్ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



# భూక్యపత్తి కుటుంబానికి పలువురి పరామర్శ



**బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,సెప్టెంబర్ 19** బయ్యారం మండలం వెంకట్రాంపురం గ్రామపంచాయతీ జగన తండా కు చెందిన భూక్య పత్తి నాయక్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ గురువారం సాయంత్రం మృతి చెందాడు.భూక్య గణేష్ నాన్న పత్తి నాయక్ పరమపదించిన సందర్భంగా వల్ల కాలనీ నుండి కాలనీ ప్రెసిడెంట్ సార్ల రమేష్, జనరల్ సెక్రెటరీ మల్యాల దేవేందర్,ట్రెజరర్ పాలకుర్తి మల్లయ్య, కాలనీ వాసులు ఐలయ్య, డాక్టర్ రవికుమార్,కుటుంబ సభ్యులు భూక్య రమేష్, గణేష్ లను పరామర్శించి గణేష్ తండ్రి మృతి పట్ల వారి కుటుంబానికి బంధుమిత్రులకు ప్రగాఢ సంతాపాన్ని సానుభూతిని తెలియజేశారు.

# బస్సు యాత్రలో పాల్గొనండి

## - మండల ఉద్యమ కారుల ఫోరమ్ అధ్యక్షులు అడిదెల వీరభద్రం



**బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,సెప్టెంబర్ 19.** తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ నెల 20వ తేదీ నుండి ఉమ్మడి వరంగల్ ఉమ్మడి జిల్లాలో బస్సు యాత్ర మొదలుకొని జనగాం నుండి బయలుదేరి వయా రోడ్ ద్వారా స్టేషన్ ఘనపూర్, పాలకుర్తి, వర్ధన్నపేట రాయపర్తి, తొర్రూర్, దంతాలపల్లి నర్సింలపేట, నెల్లికుదురు వరకు కొనసాగి అక్కడ రాత్రి బస చేసి 21 ఉదయం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోకి వస్తుంది.ఈ బస్సు యాత్రలో బయ్యారం మండలంలోని తెలంగాణ ఉద్యమకారులందరు 21న మహబూబాబాద్ జిల్లా కేంద్రం చేరుకొని తెలంగాణ ఉద్యమకారుల అమరవీరుల స్తూపం వద్ద ఉదయం 9-00 గంటలకు,రాష్ట్ర నాయకులు, పయనిస్తూన్న బస్సు యాత్ర రాష్ట్రంలోని 584 మండలాలు తిరుగుతూ కాంగ్రెస్ మేనిఫెస్టో పెట్టిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ బస్సు యాత్రను విజవంతం చెయ్యాలని, కావున ఉద్యమకారులందరూ సిద్ధంగా ఉండి మన రాష్ట్ర నాయకుడికి స్వాగతం పలకాలని ఉద్యమకారులను పిలుపునిచ్చారు. బయ్యారం మండలంలో ఉన్న తెలంగాణ ఉద్యమకారులు యాత్రలో పాల్గొని విజయవంతం చేసి కాంగ్రెస్ ప్రభుత్వానికి మన సత్తా చూపించాలని,అందరూ బస్సు యాత్ర కు తరలి రావాలని మండల అధ్యక్షులు అడిదల వీరభద్రం కోరారు.

# ఆర్థిక సహాయం అందజేసిన కాంగ్రెస్ నాయకులు



**దేవరుప్పుల సెప్టెంబర్ 19 మేజర్ న్యూస్ (సూర్య):** దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన కారుపోతుల బుచ్చయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రెడ్డి ల ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షులు నల్ల శ్రీరాములు సూచనలతో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేసి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కాసారపు ధర్మారెడ్డి గ్రామ పార్టీ అధ్యక్షులు ఉప్పుల ఉప్పలయ్య నాయకులు తోటకూరి పాండుకృష్ణ రెడ్డిరాజుల రమేష్ ఆకుల సోమనర్సయ్య ఈదునూరి రాజు నడిదే చల్మారెడ్డి పల్లపు రవి బబ్బూరి బాలరాజు రెడ్డిరాజుల ఎల్లప్ప బుర్ర ప్రభాకర్ జక్కుల గంగరాజు ఈదునూరి సోమిరెడ్డి రాసాల ఐలయ్య రేగటి సోమన్న గ్రామ యూత్ అధ్యక్షుడు ఆకుల సంతోష్ నీలారపు మహేష్ నాతి పూర్ణచందర్ గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్య కార్మికులకు వైద్య శిబిరం






**కొడకండ్ల,సెప్టెంబర్19 మేజర్ న్యూస్ (సూర్య)** గ్రామానికి పట్టుకొమ్మలుగా పనిచేస్తున్న గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామాలలో పనిచేస్తున్నటువంటి పారిశుధ్య కార్మికులు వారి యొక్క ఆరోగ్యాన్ని పణంగా పెట్టి గ్రామములో ఉన్నటువంటి వీధులను మరియు మోరీలను ఊరినీ శుభ్రపరుస్తూ ఉన్న వంటి పంచాయతీ పారిశుధ్య కార్మికులకు శుక్రవారం మండల కేంద్రంలో స్వచ్ఛత-హీ-సేవ 2025, స్వఛ్చోత్సవ-వక్షత్సవాలులో బాగంగా మండలం వివిధ గ్రామాల కు చెందిన పారిశుధ్య కార్మికులకు వైధ్య, పరిక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వైధ్యాదికారి డాక్టర్ హరికృష్ణ మాట్లాడుతూ నిత్యం మురికి కాలువలో పనిచేస్తె ఆరోగ్యం క్షిణీస్తుం దనీ పని చేసిన తర్వాత సాటరేషన్ పాంచాలనీ, ఆరోగ్యమే మహబాగ్యం మన్నారు ఆరోగ్యంలో తేడాలు కనిపించడం జరుగుతే ప్రభుత్వ దావకాణలో పరిక్ష లు చేసుకొవాలనీ ఆయన సూచించారు.ఈ కార్యక్రమం లో మండల ప్రత్యేక అదికారి,నరసింహ్మారావు, భారతి.యంఓ అలోంగ్ మరియు పిహెచ్ సీ సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశాలు, తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలకు టీవీ అందజేత



**పాలకుర్తి సెప్టెంబర్ 19 మేజర్ న్యూస్ (సూర్య)** పాలకుర్తి వాస్తవ్యులు ప్రముఖ వ్యాపారవేత్త తాళ్లపల్లి చంద్రశేఖర్ గౌడ్ పాలకుర్తి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు సుమారు 15,000 విలువ గల 43 ఇంచుల టీవీ నీ మండల విద్యాశాఖ అధికారి పోతుగంటి నర్సయ్య చేతుల మీదుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిదురాల శ్రీనివాస్ కి అందజేశారు.ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధిని చూసి తన వంతు సహాయంగా పాఠశాల అభివృద్ధిలో తాను కూడా పాలు పంచుకోవాలనే ఉద్దేశంతో పాఠశాలకు భవిష్యత్తులో అవసరమైనటువంటి వస్తువులను అందజేస్తానని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విజయ్ కుమార్, యం. శ్రీనివాస్,యన్ శ్రీనివాస్, యస్.విజేందర్ మంజుల,శ్రీలత,ఏఏపిసి చైర్మన్ శ్రీలత, ఎంఆర్సి సిబ్బంది అరుణ, సిఆర్పిలు కిషన్, సరేష్ పాల్గొన్నారు.

# గీత కార్మికుడికి రూ 50 వేల ఆర్థికసాయం

## - సహాయం అందించిన గౌడ యూనిఫామ్ ఆఫీసర్స్ యూనియన్



**పాలకుర్తి సెప్టెంబర్ 19 మేజర్ న్యూస్ (సూర్య)** పాలకుర్తి మండలంలోని విస్నూర్ గ్రామానికి చెందిన బాలగని కుమార్ గౌడ్ ఇటీవల ప్రమాదవశాత్తు తాటిచెట్టుపై నుండి జారిపడి నడుము విరిగి తాటి చెట్లను ఎక్కలేక కుటుంబ పోషణ పెద్ద మంచాన పడడంతో ఆ కుటుంబం దీనవస్థలో ఉన్నదని గ్రహించి రాష్ట్ర గౌడ యూనిఫామ్ ఆఫీసర్స్ యూనియన్ బాధ్యులు, కేజీఎఫ్ (ఎన్నారై) బాధ్యులు శుక్రవారం ఆ కుటుంబాన్ని పరామర్శించి,వారి కష్టసుఖాలను తెలుసుకొని ఆ కుటుంబానికి రూ 50 వేల ఆర్థికసాయం అందించినారు. ఈ కార్యక్రమంలో అదిలాబాద్ జిల్లా ట్రాన్స్పోర్ట్ అధికారి రవీందర్ గౌడ్, అసిస్టెంట్ కమిషనర్ ఏ చంద్రయ్య గౌడ్, మలక్పేట ఎస్హెచ్ఓ నరేందర్ గౌడ్, దూల్పేట ఎస్సై సైదులు గౌడ్, ఆలేరు ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ దీపిక గౌడ్, పాలకుర్తి ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ పద్మ గౌడ్, కేజీకేస్ రాష్ట్ర నాయకులు కారుపోతుల వేణు, వెంకటయ్య, తెలంగాణ గౌడ సంఘం జనగామ జిల్లా అధ్యక్షుడు గడ్డం రాజు గౌడ్, కేజీకేస్ జిల్లా అధ్యక్షుడు కుర్ర ఉప్పలగౌడ్, రాష్ట్ర కమిటీ సభ్యులు కమ్మగానీ నాగన్న గౌడ్, విస్నూర్ మాజీ సర్పంచ్ మాటూరి యాకయ్య గౌడ్, కులపెద్ద గౌడ బాలగని సత్తయ్య, బాలగాని యాకయ్య గౌడ్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## బోయి భీమన్న కవి జయంతి వేడుక



**పాలకుర్తి సెప్టెంబర్ 19 మేజర్ న్యూస్ (సూర్య)** 19 సెప్టెంబర్ 2025 శుక్రవారం రోజున పాలకుర్తి మండలం బమ్మెర గ్రామంలో పోతన సాహిత్య కళావేదిక ఆధ్వర్యంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత కళా ప్రపూర్ణ బోయి భీమన్న జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పోతన సాహిత్య కళావేదిక అధ్యక్ష కార్యదర్శులు మాన్యపు భుజేందర్, దేవసాని ఉపేందర్, బమ్మెర దేవస్థాన మాజీ చైర్మన్ పెందోట వెంకటాచారి, రజక సంఘం రాష్ట్ర నాయకులు మాడరాజు యాకయ్య, పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ బోయి భీమన్న ప్రముఖ రచయిత వీరు రాసిన జయ జయహే అంబేద్కర దళితులకు జాతీయ గేయంఐ నేటికీ ఊరూరా ప్రార్థన గీతంగా మారు మోగుతుందని వారన్నారు. బోయి భీమన్న 1971లో కళా ప్రపూర్ణ, 1973లో పద్మశ్రీ, 1970లో కేంద్ర సాహిత్య అవార్డు, 2001లో పద్మభూషణ్ పురస్కారం తెలుగు విశ్వవిద్యాలయం నుండిసాహిత్య పురస్కారం పొందారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాడరాజు భాస్కర్, కొత్తొజు మహేష్, మాడరాజ్ అశోక్, అరుణ్, భద్రి, మల్లయ్య, నవీన్, కిరణ్,సునీల్, తదితరులు పాల్గొన్నారు.

## కంది పంట విత్తనోత్పత్తిలో మెలకువలు



**భీమదేవరపల్లి, సెప్టెంబర్ 19(మేజర్ న్యూస్ సూర్య):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా సంస్థ శాస్త్రవేత్తల బృందం డా. వెంకన్న, డా. కృష్ణ, డా. భార్గవి, డా. పద్మజ శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా మండలంలోని కొత్తకొండలో కంది పంటను వారు పరిశీలించారు. కంది పంట విత్తనోత్పత్తిలో చేపట్టవలసిన మెళకువలు, సేంద్రియ ఎరువుల వాడకం పై రైతులకు అవగాహన కల్పించారు. కంది పంటకు యూరియా వాడకాన్ని తగ్గించాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏవో పద్మ, ఏఈఓ లు ఉన్నారు.

## విద్యార్థులకు అతిథి భోజనం



**పాలకుర్తి సెప్టెంబర్ 19 మేజర్ న్యూస్ (సూర్య)** పాలకుర్తి మండలం వావిలాల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో శుక్రవారం అతిథి భోజనం విద్యార్థులకు ఏర్పాటు చేశారు. వావిలాల గ్రామానికి చెందిన ఆలువాల రవి గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా భూపాలపల్లి జిల్లా కు పదోన్నతి పొందినందుకు పాఠశాలలో 115 మంది విద్యార్థులకు చికెన్ తో భోజనము ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమాన్ని మహాత్మా హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపకులు శ్రీ గంటా రవీందర్ అభినందించారు. ఈ కార్యక్రమం లో పాలకుర్తి మండల విద్యాధికారి పోతుగంటి నర్సయ్య,భూస రాజు అంజయ్య స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు తండ మల్లయ్య ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కృష్ణయ్య, రాజకుమార్, గౌరీ, సాంబయ్య కిషన్ అరుణ పాల్గొన్నారు.

## పొన్నాల లక్ష్మయ్యకి శాలువా కప్పి పుష్ప గుచ్ఛమిచ్చిన నాయకులు



**జనగామ టౌన్ సెప్టెంబర్ 19 మేజర్ న్యూస్ సూర్య** అమెరికా పర్యటన ముగించుకొని స్వదేశానికి వచ్చిన సందర్భంగా మాజీ మంత్రివర్యులు పొన్నాల లక్ష్మయ్య కి శాలువా కప్పి పూల గుచ్ఛమిచ్చి జూబ్లీహిల్స్ లోని తన నివాసం లో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్ ధర్మపురి శ్రీనివాస్ మైనార్టీ నాయకులు ఎండి. మాజిద్. దానం పల్లి మాజీ సర్పంచ్ బుర్ర శ్రీనివాస్ గౌడ్. సీనియర్ నాయకులు బుడిగే గురువయ్య గౌడ్. నాగమల్ల శ్రీనివాస్. సుల్తాన్ గోవిందరెడ్డి. రఘు ఠాగూర్. కూరపాటి మధు.సౌడ మహేష్. ఎండి ఫయాజ్. మదూర్ రాజు.పాల్గొన్నారు గుచ్ఛమిచ్చి జూబ్లీహిల్స్ లోని తన నివాసం లో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్ ధర్మపురి శ్రీనివాస్ మైనార్టీ నాయకులు ఎండి. మాజిద్. దానం పల్లి మాజీ సర్పంచ్ బుర్ర శ్రీనివాస్ గౌడ్. సీనియర్ నాయకులు బుడిగే గురువయ్య గౌడ్. నాగమల్ల శ్రీనివాస్. సుల్తాన్ గోవిందరెడ్డి. రఘు ఠాగూర్. కూరపాటి మధు.సౌడ మహేష్. ఎండి ఫయాజ్. మదూర్ రాజు.పాల్గొన్నారు

## పోషణభియన్ పై అవగాహన



**కొడకండ్ల,సెప్టెంబర్19 మేజర్ న్యూస్ (సూర్య)** కొడకండ్ల అంగన్వాడీ సెంటర్ ఆద్వర్యంలో జరుగుతున్న పోషణ మాసం కార్యక్రమం కొడకండ్ల,మండల కేంద్రంలో ఉన్నఅంగన్వాడీ సెంటర్లో భాగంగా గ్రామంలో అంగన్వాడీ సెంటర్లో పోషనబియాన్ కార్యక్రమం పై తల్లిదండ్రులకు మరియు యువకులకు అవగాహనా కల్పించారు, ఈ సందర్బంగా ఆకు కూరలు, పిండి వంటలు తీంటామనీ,ప్రతిజ్ఞ చేసారు, అదే అంగన్వాడీ సెంటర్ లో తల్లిదండ్రులే దోషను ఆకు కూరలు ఏవిధంగా చేయాలని ఆసెంట్లో చేసారు.కార్యక్రమం లో సూపర్వైజర్, అంగన్వాడీ కార్యకర్త, విధ్యార్థుల తల్లీతండ్రులు, గర్భిణీ స్త్రీలు, కిషోర బాలికలు పాల్గొన్నారు.

## పార్థివ దేహానికి నివాళులు



**జనగామ టౌన్ సెప్టెంబర్ 19 మేజర్ న్యూస్ సూర్య** జనగామపట్టణంలో కురుమ సంఘం ప్రధాన కార్యదర్శి జయ మల్లేశ్ మాతృమూర్తి ఈ రోజు మృతి చెందగా వారి పార్థివ దేహానికి నాగపూరి కిరణ్ గౌడ్ పూల మాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబానికి సానుభూతి తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనగాం జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు గానిపాక మహేందర్,జనగాం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దూడల సిద్దయ్య గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సర్వ నర్సింగ్ రావు, వెంకట్ రెడ్డి, జిల్లా బీసీ సంఘం నాయకుడు ఎదునూరి. రవి, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ , కాముని శ్రీనివాస్ ,మాజీ ఉపాధ్యక్షుడు మధు, తదితర నాయకులు మరియు కురుమ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## లైన్స్ క్లబ్ ఆఫ్ ఆధ్వర్యంలో రక్తదానం



**జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 19):-** జనగామ పట్టణంలో ఏరియా హాస్పిటల్ లో లైన్స్ క్లబ్ ఆఫ్ మిలీనియం ఆధ్వర్యంలో జాతీయ రక్తదాన వార్షికోత్సవం సందర్భంగా లయన్స్ జిల్లా 320 ఫ్ గవర్నర్ డా. చంద్ర శేఖర్ ఆర్య మరియు వారి సతీమణి డా . రాజేశ్వరి పుట్టిన రోజు సందర్బంగా క్లబ్ అధ్యక్షుడు లయన్ బండ బిక్షపతి అద్వర్యం లో లయన్ బైరుగౌతమ్ తన 20వ సంవత్సరం పుట్టిన రోజు సందర్భంగా మొదటిసారి రక్తదానం చేశారు. ఇట్టి కార్యక్రమంలో పూర్వ రీజియన్ చైర్మన్ శ్రీరామ్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఇంత చిన్న వయసులో రక్తదానం చేయడం పై అవగాహన వచ్చినందుకు అలాగే రక్తదానం చేసినందుకు రక్తదాతను అభినందించారు, అలాగే ఇలాంటి పిల్లలను చూసి యువత ఎంతో స్ఫూర్తి పొందాలని అలాగే రక్తదానం చేసి వివిధ సేవా కార్యక్రమంలో పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్ బైరు వెంకటేశ్వర్లు బ్లడ్ బ్యాంక్ డాక్టర్లు కరుణాకర్ రాజు మోర్తాల దివ్య రక్త దాతలకు సర్టిఫికెట్ ప్రదానం చేశారు.

# ప్రజలకు అందుబాటులో 108, 102 సేవలు



## - వందలాది ప్రాణాలను కాపాడిన సిబ్బంది

**ఆత్మకూరు సెప్టెంబర్ 19 మేజర్ న్యూస్ (సూర్య):** ఆత్మకూరు మండల ప్రజలకు అత్యవసర వైద్య సేవల్లో 108, 102 అంబులెన్స్ సేవలు అద్భుతంగా నిలుస్తున్నాయి. శుక్రవారం ఆత్మకూరు మండల పీహెచ్సీలో హన్మకొండ జిల్లా మేనేజర్ మంద శ్రీనివాస్ అంబులెన్స్ లోని అత్యవసర వైద్య పరికరాలు, మందులు, రికార్డులను పరిశీలించారు. జనవరి నుండి ఆగస్టు వరకు 108 అంబులెన్స్ సిబ్బంది 960 ప్రాణాలను కాపాడినందుకు అభినందించారు. వర్షాకాలం వ్యాధుల సమయంలో 108 సేవలను సకాలంలో వినియోగించుకోవాలని, ఫోన్ రాగానే 30 సెకండ్లలో బయలుదేరి ప్రజలకు మెరుగైన వైద్య సహాయం అందించాలని సూచించారు. అలాగే 102 సర్వీస్ ద్వారా గర్భిణీలు ఇంటి నుండి హాస్పిటల్‌కి, హాస్పిటల్ నుండి ఇంటికి ఉచితంగా రవాణా చేయబడుతుందని, ప్రైవేట్ వాహనాలపై ఆధారపడవద్దని సూచించారు. 2025 సంవత్సరం జనవరి నుండి ఆగస్టు వరకు 108 అంబులెన్స్ ద్వారా 760 ప్రాణాలు కాపాడగా, 102 అంబులెన్స్ ద్వారా 2360 గర్భిణీలకు సేవలు అందించబడినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ ఎం ఈ మంద శ్రీనివాస్, ఈ ఎన్ టిలు రమేష్, నరేష్, పైలెట్స్ కత్తుల రాజు, ముత్యాల ప్రకాష్, 102 కెప్టెన్ జగదీష్ పాల్గొన్నారు.



# ఒకేరోజు 35 మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీ

## - మండల ప్రత్యేక అధికారి మరియన్న



**నెల్లికుదురు సెప్టెంబర్ 19 మేజర్ న్యూస్(సూర్య)** నాలుగుసొసైటీ కేంద్రాలలోఒకే రోజు35 టన్నుల యూరియా పంపిణీ చేయడం జరిగిందనిమండల ప్రత్యేక అధికారి జీలుగు మరియన్న అన్నారు.జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ఆదేశాల మేరకు మండల ప్రత్యేక అధికారి జిల్లాఉద్యానపట్టు పరిశ్రమ శాఖఅధికారిజిలుగుమరియన్న ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని నాలుగు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల కేంద్రాలలో రైతులకురైతు భరోసా డేటాప్రకారం ముందస్తు సమాచారంఅందించి 35 మెట్రిక్ టన్నుల యూరియాను ఏకకాలంలో పంపిణీ చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులకు డాటా బేస్ ఆధారంగా పోలీసుల సహకారంతో యూరియా పంపిణీ చేయడం వల్లఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండాయూరియా పంపిణీ జరుగుతోందని అన్నారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సిహెచ్ నరేష్,ఎంపీడీవో సింగరపు కుమార్,ఎస్సై రమేష్ బాబు,మండల వ్యవసాయ శాఖ అధికారులు,ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పీఎం విశ్వకర్మ యోజన టూల్ కిట్ల పంపిణీ



**కొత్తగూడ సెప్టెంబర్ 19 (మేజర్ న్యూస్ (సూర్య)** కొత్తగూడమండల కేంద్రంలో ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన టూల్ కిట్లను భారతీయ జనతా పార్టీ కొత్తగూడ మండల అధ్యక్షుడు యాదగిరి మురళి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేతివృత్తులను ఆదుకోవాలని దృఢ సంకల్పంతో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సంకల్పించి పీఎం విశ్వకర్మ యోజన పథకాన్ని తీసుకురావడం జరిగిందని తద్వారా చేతివృత్తుదారులందరికీ ఏడు రోజుల శిక్షణతో పాటు నాలుగు వేల రూపాయల స్టయిఫండ్ ఇచ్చి 15 వేల రూపాయల విలువగల పనిముట్లను ఇస్తూ 3 లక్షల వరకు బ్యాంకు రుణం అందించడం జరుగుతుందని అన్నారు సామాన్య ప్రజలకు సైతం ప్రభుత్వ పథకాలు అందాలన్నటువంటి ముఖ్య ఉద్దేశం నరేంద్ర మోడీ ధని అన్నారు. ఈ పంపిణీ కార్యక్రమంలో పోస్ట్ ఆఫీస్ సిబ్బంది , బీజేపీ నాయకులు వజ్జ రవి హరిలాల్ నాయక్ మరియు లబ్ధిదారులు అబ్బనపురి ఉపేంద్ర చారి, బోనాల ప్రవీణ్ చారి తదితరులు పాల్గొన్నారు.

# చెక్కు పంపిణీ



**చెన్నారావుపేట సెప్టెంబర్ 19 మేజర్ న్యూస్ సూర్య..** బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుని నర్సంపేట మార్కెట్ డైరెక్టర్ కోరే కుమార స్వామి ఆధ్వర్యంలో .. మండల కేంద్రానికి చెందిన చీరబోయిన గణేష్ అనారోగ్యానికి గురై ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందారు.. ఈ మేరకు బాధిత కుటుంబాలకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు 14 వేల రూపాయల చెక్కుని అందించారు..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు గుగులోతు ఈర్యా నాయక్, మాజీ సర్పంచ్ మేకల నర్సయ్య,నాయకులు బొంత శ్రీను, కుండే కుమార స్వామి, మెంతుల రమేష్,మాచర్ల ఎల్లగౌడ్,బాబు తోట రాము,చేవ్వ బక్కన్న, చంద్రమౌళి, యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు కందిక ప్రవీణ్ కుమార్, కొమురయ్య జేపాల్ రెడ్డీ, గుంజే రమేష్, యువజన కాంగ్రెస్ నాయకులు వనపర్తి శోభన్,తదితరులు పాల్గొన్నారు..

# గవర్నర్ తో అవార్డు అందుకున్న గిరిజన ఆణిముత్యం



**కొత్తగూడ సెప్టెంబర్ 19 (మేజర్ న్యూస్ (సూర్య)** కొత్తగూడ ఏజెన్సీ మండలంలోని లో గిరిజన తండా మైలారం లో జన్మించిన డాక్టర్ బానోత్ అనిల్ కుమార్ మామునూర్ కాలేజ్ ఆఫ్ వెటర్నరీ సైన్స్ నుండి వెటర్నరీ ఫార్మకాలజీ మరియు అసోసియేట్ ప్రొఫెసర్ ఉన్నారు. శుక్రవారం రోజున పీవీ నరసింహారావు తెలంగాణ వెటర్నరీ విశ్వవిద్యాలయం యొక్క 5 వ స్నాతకోత్సవం లో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శ్రీ జిష్ణు దేవ్ వర్మ గారి నుండి మెరిటోరియస్ టీచర్ అవార్డు ను అందుకోవడం జరిగింది.వారి తండ్రి బానోత్ బాలాజీ రిటైర్డ్ హెల్త్ డిపార్ట్మెంట్ సూపర్వైజర్ గా పని చేశారు.

# ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు

## - సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి: డాక్టర్ వాణి



**దంతాలపల్లి,సెప్టెంబర్ 19 మేజర్ న్యూస్ (సూర్య):** ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని,సీజనల్ వ్యాధుల నివారణ కొరకు టైఫాయిడ్, మలేరియా,డెంగ్యూ విష జ్వరాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పెద్దముప్పారం పల్లె దవాఖానా డాక్టర్ వాణి అన్నారు.శుక్రవారం గ్రామంలో పల్లె దవాఖానా ఆధ్వర్యంలో ఎస్సీ కాలనీలో వైద్య శిబిరం నిర్వహించారు.వైద్య శిబిరంలో డాక్టర్ వాణి రోగులకు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులను పంపిణీ చేశారు.కొందరు జ్వరంతో బాధపడుతుండగా డెంగ్యూ పరీక్షలు చేసినట్లు తెలిపారు.శిబిరంలో ప్రత్యేకంగా బీపీ,షుగర్ ఉన్న వ్యాధిగ్రస్తులను పరీక్షించి వారికి నెలకు సరిపడా మందులను పంపిణీ చేశారు.వైద్య శిబిరంలో గ్రామ నాయకులు,ఏఎన్ఎంలు,ఆశ వర్కర్లు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఏడు రోజుల ప్రత్యేక శిబిరం






**కొత్తగూడ సెప్టెంబర్ 19 మేజర్ న్యూస్ (సూర్య)** జాతీయ సేవా పథకం ఎన్ఎస్ఎస్ క్రింద కొత్తగూడ ప్రభుత్వ జూనియర్ కళాశాల యూనిట్ అందు ఏడు రోజుల ప్రత్యేక శిబిరాన్ని గుంజేడు లో శుక్రవారం రోజున ప్రిన్సిపాల్ కాకతీయ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఆధ్వర్యంలో 50 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లతో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కీర్తి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని శుక్రవారం రోజున కళాశాల ప్రిన్సిపాల్ బానోత్ వెంకన్న ప్రారంభించారు ఇందులోని భాగంగా గుంజేడు ముసలమ్మ జాతర దగ్గర ప్లాస్టిక్ నివారణ కొరకు అవగాహన కల్పించారు.

## బీసీలపై అగ్రవర్ణ రాజకీయ పార్టీల వైఖరి

# మారకుంటే దేశంలో మరో స్వాతంత్ర్య పోరాటమే

- బీసీలకు విద్యా, ఉద్యోగ రాజకీయ రంగంలో 42 శాతం ఇవ్వాలి
- నవంబర్ 9న భువనగిరిలో లక్ష మందితో బీసీల రాజకీయ యుద్ధబేరి సభ
- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్



**హసన్పర్తి, సెప్టెంబర్ 19, మేజర్ న్యూస్ (సూర్య)** బీసీలపై అగ్రవర్ణ రాజకీయ పార్టీల వైఖరి మారకుంటే దేశంలో మరో స్వాతంత్ర్య పోరాటమే లక్ష్యంగా పోరాడేందుకు పార్టీలకు, జెండాలకు, కులాలకతీతంగా, బీసీ ఎజెండాతో బీసీ కుల సంఘాలన్నింటిని ఏకతాటిపైకి తీసుకొచ్చి అగ్రవర్ణ పార్టీల భరతం పడతామని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు. శుక్రవారం హన్మకొండలోని ఫాతిమా నగర్ లో గల వైష్ణవి గ్రాండ్ హోటల్ లో బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర రాజకీయ మేధో మదన రాష్ట్ర స్థాయి సమావేశాలు రాష్ట్ర అధ్యక్షుడు భైరీ రవికృష్ణ అధ్యక్షతన జరిగాయి. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర రాజకీయ మేధో మదన సమావేశాలకు ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ తెలంగాణ 33 జిల్లాల నలుమూలల నుండి వచ్చిన బీసీ నాయకులనుద్దేశించి మాట్లాడారు. శుక్రవారం వరంగల్ వేదికగా జరుగుతున్న ఈ రాజకీయ మేధో మదన రాష్ట్ర స్థాయి సమావేశంలో తీసుకున్న అంశాలపై చర్చించి ఏకగ్రీవంగా తీర్మానించినందుకు రాష్ట్ర కమిటీని ఆయన అభినందించారు. అదేవిధంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లను పెంచిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలన్నారు. ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లను పెంచుతూ అసెంబ్లీలో చేసిన బిల్లులను రాష్ట్రపతి, అలాగే అసెంబ్లీలో చేసిన చట్టాన్ని రాష్ట్ర గవర్నర్ తక్షణమే ఆమోదించి బీసీలకు తగిన న్యాయం చేయాలన్నారు. బీసీ రిజర్వేషన్లను తమిళనాడు రాష్ట్ర తరహాలో పెంచడానికి 9వ షెడ్యూల్లో కేంద్ర ప్రభుత్వం వెంటనే చేర్చాలని డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్లను పెంచకుండా కేంద్ర ప్రభుత్వం ఢిల్లీలో రాష్ట్రపతి భవన్ ను రాష్ట్రంలో రాజ్ భవన్ ను ప్రభావితం చేస్తూ,బీసీలకు కేంద్రంలోని బిజెపి



ప్రభుత్వం అన్యాయం చేస్తుందన్నారు. బీసీలపై బీజేపీ ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న బీసీ రిజర్వేషన్ల బిల్లులను చట్ట రూపంలో తీసుకురావాలని కోరారు. స్వాతంత్ర్యం సిద్ధించి 79 సంవత్సరాలు పూర్తయినప్పటికీ ఇప్పటి వరకు కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖ లేకపోవడం మూలంగా బీసీలు అన్ని విధాలుగా నష్టపోతున్నారని, వెంటనే కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని, చట్టసభలలో జనాభా దామాషా ప్రకారం బీసీలకు రాజకీయ రిజర్వేషన్లు, మహిళా బిల్లులో బీసీ మహిళలకు సబ్ కోటా, బీసీ క్రిమిలేయర్ రద్దు, ఉన్నత న్యాయస్థానాల్లో బీసీ, ఎస్సీ,ఎస్టీ రిజర్వేషన్ల అమలు,బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు, ప్రైవేట్ రంగంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లను కల్పించడానికి దేశవ్యాప్తంగా బీసీ ఉద్యమాన్ని ఉధృతం చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నియమించిన నామినేటెడ్ పోస్టులలో బీసీలకు అన్యాయం జరుగుతుందని, రాష్ట్ర ప్రభుత్వానికి 42 శాతం రిజర్వేషన్ల పట్ల ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్న రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే సమాచార కమీషనర్లు, ప్రభుత్వ సలహాదారులు, రాష్ట్ర మంత్రి వర్గంలో బీసీల జనాభా ప్రాతిపాదికన మంత్రులు, క్యాబినెట్ చైర్మన్ లు, సీఎం పేసి నుండి మొదలుకొని జిల్లా కలెక్టర్లు, జిల్లా ఎస్పీలు, ప్రభుత్వ సెక్రెటరీలలో బీసీలకు జనాభా దామాషా ప్రకారం వాటా కల్పించాల్సిందేనన్నారు. బీసీల పోరాటాన్ని రాజకీయ పోరాటంగా ముందుకు తీసుకెళ్ళేందుకు బీసీ మేధావుల సూచనలను, సలహాలను పరిగణలోకి తీసుకుని నవంబర్ 9న నిర్వహించబోయే భువనగిరి సభా వేదికగా రాజకీయ భవిష్యత్ ఎజెండాను ప్రకటిస్తామని జాజుల శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటీ రిటైర్డ్ అధ్యాపకులు కూరపాటి వెంకటనారాయణ, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, బీసీ కులాల జేఏసీ అధ్యక్షులు కుందాచారి గణేష్ చారి, బీసీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సుంకరి శ్రీనివాస్, బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ముకురాల చంద్రశేఖర్, బీసీ కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వరంగల్ శ్రీనివాస్ యాదవ్, బీసీ విద్యార్థి సంఘం కేంద్ర కమిటీ అధ్యక్షులు తాటికొండ విక్రమ్ గౌడ్, బీసీ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు కనుకాల శ్యామ్ కురుమ, బీసీ మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు మనిమంజరి, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు గౌడుగు మహేష్ యాదవ్, బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దాడి మల్లయ్య యాదవ్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి భీమగాని యాదగిరి గౌడ్, గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బోనగాని యాదగిరి గౌడ్, వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు పల్లెపు సమ్మయ్య, కాకతీయ యూనివర్సిటీ పాలకమండలి సభ్యులు డాక్టర్ చిర్ర రాజు గౌడ్, ప్రొఫెసర్ సంగాని మల్లేశ్వర్, బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు అరగంట నాగరాజ్, బీసీ యువజన సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు పాండవుల సురేష్, కాసగాని అశోక్ గౌడ్, బీసీ మహిళా సంఘం కమిటీ సభ్యులు తమ్మేలా శోభరాణి, మాదం పద్మజా దేవి, తంగళ్లపెల్లి అరుణ, తెల్ల సుగుణ, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.



## పండ్లు, బ్రెడ్ పంపిణీ



**పాలకుర్తి సెప్టెంబర్ 19 మేజర్ న్యూస్ (సూర్య)** లయన్స్ క్లబ్ ఆఫ్ పాలకుర్తి ఆధ్వర్యంలో, 19-09-2025న లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఉమ్మడి వరంగల్ జిల్లా గవర్నర్ డాక్టర్ శ్రీ చంద్రశేఖర్ ఆర్య -రాజ్యలక్ష్మి దంపతుల జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక గవర్నమెంట్ హాస్పిటల్ మరియు రాజా రమ్య (డాక్టర్ ఎం. బుచ్చిరెడ్డి) హాస్పిటల్‌లలో అవసరార్థులైన రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు చారగొండ్ల ప్రసాద్ మాట్లాడుతూ మా జిల్లా గవర్నర్ గారైన డాక్టర్ శ్రీ చంద్రశేఖర్ ఆర్య,రాజ్యలక్ష్మి ల సమాజ సేవలో ఎల్లప్పుడూ మార్గదర్శకులుగా నిలుస్తున్నారు. వారి పుట్టినరోజు సందర్భంగా అవసరార్థులకు పండ్లు పంపిణీ చేయడం ద్వారా మేమంతా ఆనందంగా సేవ చేయగలిగాం. మా లయన్స్ క్లబ్ సభ్యుల తరపున జిల్లా గవర్నర్ దంపతులకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. వారు ఇరువురు మరింత ఆయురారోగ్యాలతో, సేవా కార్యక్రమాల్లో ముందుండాలని ఆకాంక్షిస్తున్నాను అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్ శీల చంద్రశేఖర్, కార్యదర్శి దేవసాని కృపాకర్, కోశాధికారి పబ్బా సంతోష్,క్లబ్ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి రాఘవరావు, డాక్టర్ ఎం. బుచ్చిరెడ్డి, జైపాల్ రావు,క్లబ్ నాయకులు నంగునూరు రవీందర్, బజ్జూరి వేణుగోపాల్, ఇమ్మడి దామోదర్, గజ్జి సంతోష్ కుమార్, నాగమల్ల సోమేశ్వర్, అబ్బాస్ అలీ డాక్టర్ తమ్మి వంశీ తదితరులు పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్న జనగామ రాక





**జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 19):-** ఎం.ఎల్.సి, తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపకులు తీన్మార్ మల్లన్న శుక్రవారం జనగామ జిల్లా కేంద్రానికి విచ్చేశారు. హన్మకొండ నుండి నేరుగా జనగామ ఆయుష్మాన్ హాస్పిటల్ కు రావడంతో కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కల్నల్ డాక్టర్ మాచర్ల బిక్షపతి ఆహ్వానం పలికారు. రాజ్యాధికారం దిశగా అడుగులు ముందుకు వేయాలని ఈ సందర్భంగా పలువురు తీన్మార్ మల్లన్నను కోరారు. పలువురు మల్లన్న ను శాలువలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు దిగోజు నర్సింహచారి, దిగోజు సాంబయ్యచారి, కవి,గాయకులు జి.కృష్ణ పాల్గొన్నారు.

# సిద్ధార్థ లో ముందస్తు బతుకమ్మ పండుగ వేడుకలు

## - తెలంగాణ సాంప్రదాయ, సంస్కృతులను కాపాడుకునే బాధ్యత అందరిది
## - కంది విజయ గోపాల్ రెడ్డి

**చెన్నారావుపేట సెప్టెంబర్ 19 మేజర్ న్యూస్ సూర్య** చెన్నారావుపేట మండల కేంద్రంలోని సిద్ధార్థ గురుకుల హైస్కూల్లో ముందస్తుగా బతకమ్మ పండుగ ఉత్సవాలను విద్యార్థులు ఉపాధ్యాయులు కలిసి ఎంతో వైభవంగా శు క్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులు రంగురంగుల పూలతో బతుకమ్మలు పేర్చి బతుకమ్మ ఆటపాటలు పాడారు.ఈ సందర్భంగా సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్ కంది విజయగోపాల్ రెడ్డి మాట్లాడుతూ మన సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాలని అన్నారు.తెలంగాణలో అతిపెద్ద పూల పండుగ బతుకమ్మ పండుగ అన్నారు తొమ్మిది రోజులపాటు ఎంతో మహిళలు ఆనందోత్సవాల మధ్య వైభవంగా జరుపుకునే పండుగని కొనియాడారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను పెంపొందించుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం అండెం స్వరూప కరుణాకర్ రెడ్డి, ముదురు పద్మ, రోజా రాణి ,స్వప్న, నామాల సృజన ,శైలజ ,శిరీష, రజిత, దివ్య జ్యోతి, స్రవంతి, రమాదేవి ,గీత, సంధ్య, రోజా, శ్రావణి, రమ ,స్వాతి ,లావణ్య తదితరులు పాల్గొన్నారు .





# ఫ్లెక్సీ ప్రింటింగ్ సెంటర్ ను ప్రారంభించిన ఎస్సై





**నెల్లికుదురు సెప్టెంబర్ 19 మేజర్ న్యూస్(సూర్య)** యువతఅభివృద్ధిలోకి రావడానికిన్యాయమైన వృత్తిని ఎంచుకొనినాణ్యతనువిస్తరిస్తే అభివృద్ధి వెతుక్కుంటూ వస్తుందనిఎస్సై రమేష్ బాబు అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోనిఅంబేద్కర్ సెంటర్లో శ్రీ ఫ్లెక్సీసెంటర్ను నిర్వాహకులు శ్రీకాంత్ యాదవ్, నెహ్రూ నాయక్ల దంపతులతో కలిసిఎస్సై రమేష్ బాబురిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూప్రస్తుత సమాజంలోప్రతి సందర్భానికి ఫ్లెక్సీ సర్వసాధారణమైపోయిందని నాణ్యత ప్రమాణాలు పాటిస్తూఅభివృద్ధిలోకి రావాలని సూచించారు. అనంతరం ఫోటోగ్రఫీ అసోసియేషన్ సభ్యులు నిర్వాహకులకు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు మాజీ బత్తిని అనిల్ గౌడ్,మాజీ వైస్ ఎంపీపీ వెంకటేష్, హనుమంతు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుగులోతు బాలాజీ నాయక్, ఎడ్ల మహేష్, నెల్లికుదురు ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ సభ్యులు చారి, గంధం వెంకటేష్, శ్రీధర్, జీవన్,నాగేంద్రప్రసాద్, యాకూబ్, విశ్వనాథ్,అనిల్, తదితరులు పాల్గొన్నారు

# బోధనాభ్యాసన సామగ్రితో గుణాత్మక విద్య

## - జిల్లా అడిషనల్ కలెక్టర్ పింకేష్ కుమార్
## - జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి శ్రీనివాస్
## - జిల్లా స్థాయి టిఎల్ఎం మేళాలో ప్రధానోపాధ్యాయులు శివగారి కిరణ్ కుమార్





**దేవరుప్పుల సెప్టెంబర్ 19 మేజర్ న్యూస్ (సూర్య):**గుణాత్మక విద్యను అందించడంలో బోధనాభ్యాసన సామగ్రి దోహదం చేస్తుందని జనగామ జిల్లా ఇన్చార్జి కలెక్టర్ అడిషనల్ కలెక్టర్ (ఎఫ్ఎసి డిఇవో) పింకేష్ కుమార్ జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి (ఏఎంవో) శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన బోధనాభ్యసన సామగ్రి జిల్లా మేళాలో దేవరుప్పుల మండలంలోని నీర్మాల హరిజన కాలనీ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివగారి కిరణ్ కుమార్ రూపొందించిన టిఎల్ఎం ఎగ్జిబిట్ ను జిల్లా అధికారులు సందర్శించి తిలకించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తరగతి గదుల్లో టీఎల్ఎం ఉపయోగించి వినూత్న బోధనా పద్ధతులను వాడడం వల్ల సత్ఫలితాలు వస్తాయని విన్నదానికంటే చేయడం ద్వారా నేర్చుకున్న అంశాలు విద్యార్థుల మదిలో ఎక్కువకాలం గుర్తుఉంటాయని పేర్కొన్నారు. టిఎల్ఎం మేలాను అద్భుతంగా నిర్వహిస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయులందరినీ అభినందించారు. ఉపాధ్యాయుల బోధన తీరులో విద్యార్థుల అభ్యసన సామర్థ్యాల పెరుగుదలలో చాలా మార్పు కనబడుతుందని అన్నారు. తెలుగు ఇంగ్లీష్ గణితం పరిసరాల విజ్ఞానం సబ్జెక్టుల వారిగా టిఎల్ఎం ప్రదర్శించడం అభినందనీయమని, తరగతి గది వాతావరణం ఆహ్లాద పరుస్తాయని విద్యా బోధన సులువుగా విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో సాగుతుందని ప్రతి ఉపాధ్యాయుడు టిఎల్ఎం ను తరగతి గదిలో ఉపయోగించాలని సూచించారు. జిల్లాలోని 12 మండలాల నుండి దాదాపు 126 ఎగ్జిబిట్స్ లను ప్రదర్శించడం అభినందనీయమని అన్నారు.

# ఆర్టీసీ బస్సుకు తప్పిన ప్రమాదం



**కొడకండ్ల,సెప్టెంబర్19 మేజర్ న్యూస్ (సూర్య)** తొర్రూర్ డిపోకు చెందిన ఎక్స్ ప్రెస్ బస్ జగ్గదీరీగుట్ట నుండి తొర్రూరు వెల్లె తొర్రూర్ డిపోకు చెందిన బస్ కొడకండ్ల ఎస్ఆర్ ఎస్ పి వంతెన సమీపంలో బస్ టైర్ పలుగడంతో డైవర్ చాకచక్యంగా బస్సు ను కాల్వలో పడనీయకుండా తప్పించి రోడ్ డివైడర్ మీదుకు బస్సును మల్లించాడు.ఈ విషయం తెలిసిన స్థానిక యువత రోడ్డు డివైడర్ ను కట్ చేసి బస్సు ను రోడ్డు మీదికి తీసుకొని వచ్చారు, ప్రయాణికులు ప్రాణ అపాయం నుండి బయటకు తీసుకొని వచ్చిన డ్రైవర్ కు స్థానికులు పెద్ద ఎత్తున అభినందనలు తెలిపారు.

# రాపాక ఉదయ్ శర్మకు "పురోహిత దిగ్గజ" అవార్డు



వరంగల్, సెప్టెంబర్ 19, వరంగల్ నగరానికి చెందిన రాపాక ఉదయ్ శర్మ సేవలకు "పురోహిత దిగ్గజ" అవార్డు ను అందజేశారు.విల్లుపురం (తమిళనాడు) కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఇంటర్నేషనల్ హిందూ టెంపుల్స్ అండ్ స్పిరిట్యుయల్ ఆస్ట్రోలజర్స్ వెల్ఫేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో "6వ ఇంటర్నేషనల్ స్పిరిట్యుయల్ ఆస్ట్రోలాజికల్ కాన్ఫరెన్స్, ఐకానిక్ అవార్డ్స్ తెలంగాణ-2025" శనివారం రోజున వరంగల్ నగరంలోని పుష్పరాజ్ కన్వెన్షన్స్ హాల్ లో వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వరంగల్కు చెందిన ప్రముఖ వాస్తుపురోహితులు, వివర్స్ కాలనీ శ్రీరేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయ ప్రధాన అర్చకులు రాపాక ఉదయ్ శర్మ కు విశిష్ట సేవలకు గాను "పురోహిత దిగ్గజ" బిరుదుతో సత్కరించారు.సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ జె. విశ్వనాథన్ చేతుల మీదుగా, స్థానికంగా పలువురు ప్రముఖ పండితుల సమక్షంలో శాలువా కప్పి, సన్మానించారు.

# నలుగురు పేకాటరాయుళ్ల అరెస్ట్



**భీమదేవరపల్లి, సెప్టెంబర్ 19(మేజర్ న్యూస్ సూర్య):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర పోలీస్ స్టేషన్ పరిధిలో పేకాట ఆడుతున్న నలుగురిని పోలీసులు పట్టుకున్నారు. ఎస్సై దివ్య వివరాల మేరకు రత్నగిరి గ్రామ శివారులో శుక్రవారం పేకాట ఆడుతున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు దాడులు నిర్వహించి నలుగురిని అదుపులోకి తీసుకున్నట్లు వెల్లడించారు. వారి నుంచి నాలుగు సెల్ ఫోన్లు, ప్లేయింగ్ కార్డ్స్ స్వాధీనం చేసుకోవాలని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ దివ్య తెలిపారు.